



ఖనిలో శ్రీకృష్ణుని వేషధారణలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

20

www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

## పెద్దపల్లి

శనివారం ▪ 12-8-2017



- ప్రశ్నార్థకంగా ఎస్సారెస్పీ ఆయకట్టు
- నీళ్లు లేక వెలవెలబోతున్న ప్రాజెక్టు
- ఖరీఫ్‌పై ఆశలు వదులుకుంటున్న రైతులు

# తగ్గనున్న వరిసాగు

జిల్లాలో వరి సాగు విస్తీర్ణం తగ్గనుంది... శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై ఆధారపడి రైతులు సాగు చేస్తారు... ప్రాజెక్టు నీటి సామర్థ్యం 90 టీఎంసీలు కాగా, అందులో 9 టీఎంసీలు కూడా లేవు. ఎస్సారెస్పీ ఆయకట్టు కింద లక్షా 76 వేల ఎకరాల సాగు భూములు ఉండగా, ఇందులో 34 వేల ఎకరాలకు వ్యవసాయ బావులు, చెరువులు, కుంటల ద్వారా సాగు నీరు అందుతోంది. మిగతా భూముల్లో పంటలు సాగు చేయాల్సి ఉండగా నీరు లేక భూములు బీడువారాయి. నారు పోసుకుని రైతులు సిద్ధంగా ఉన్నా వరుణుడు కరుణించడం లేదు. ఎస్సారెస్పీ నిండని కారణంగా రైతులు నష్ట పోవాల్సి వస్తోంది. దీంతో ఖరీఫ్ సాగుపై ఆశలు వదులుకుంటున్నారు.

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)



ఖిలావనపర్తిలో బీడుగా ఉన్న భూములు



6

## మేడారం చెరువు పనులు వేగవంతం

- ఎల్లంపల్లి పైపులైన్ నిర్మాణం పూర్తికి అధికారులు కసరత్తు
- చెరువులో నీరు ఖాళీ ● తవ్విన రోడ్డు పూడ్చివేత
- మేడారం చామనపల్లి రాకపోకలు ప్రారంభం

◆ ధర్మారం 10లో



కట్ట నిర్మాణంలో భాగంగా చెరువులో తవ్విన కాలువ

గ్రంథాలయాలు

## విజ్ఞాన భాండాగారాలు

- నేడు జాతీయ గ్రంథాలయ దినోత్సవం

◆ పెద్దపల్లి కల్చరల్ 20



జిల్లా గ్రంథాలయము

## మెగా ర్యాలీకి కసరత్తు

- 20 వేల మందితో 14న జాతీయ జెండా ప్రదర్శన
- జన సమీకరణ, జెండా సామగ్రి సేకరణ
- కొనసాగుతున్న రిహార్సల్స్

◆ పెద్దపల్లి టౌన్ 3



విద్యార్థుల రిహార్సల్స్

## తూనికలు, కొలతలలో మోసాలకు పాల్పడితే

# కఠిన చర్యలు

● ఎస్ విజయ్‌కుమార్,
జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి, రాజన్న సిరిసిల్ల



ఇంటర్వ్యూ

**సిరిసిల్ల రూరల్ :** "రాజన్న సిరిసిల్ల జిల్లాలో తూనికలు, కొలతలలో తేడాలపై తనిఖీలు ముమ్మరం చేశాం.. వ్యాపార వాణిజ్య సముదాయాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రేషన్ గోదాములు, బంగారు దుకాణాలు, పెట్రోలు బంక్‌ల తో పాటు గ్యాస్ ఏజెన్సీలపై దాడులు చేశాం.. ఇప్పటి వరకు 300ల కేసులను నమోదు చేసి జరిమానాలు కూడా విధించాం. వాణిజ్య, వ్యాపార సముదాయాల్లో విక్రయించే ప్రతి వస్తువును ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి. ప్రతి వస్తువుపైనా కంపెనీ సంబంధించిన డిక్లరేషన్‌తో పాటు పూర్తి అడ్రస్ ఉంటేనే వ్యాపారులు విక్రయించాలి.. అలా లేకుండా విక్రయిస్తే చర్యలు తీసుకుంటున్నాం" అంటూ ఎస్ విజయ్ కుమార్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

**ఆంధ్రజ్యోతి : తూనికలు, కొలతలపై ఏవిధంగా తనిఖీలు చేస్తున్నారు.?**

**అధికారి :** జిల్లా వ్యాప్తంగా తూనికలు కొలతలపై నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు 300లకు పైగా కేసులు నమోదు చేసి జరిమానాలు విధించాం. స్టాంప్ ఫీజు కింద రూ. 4 లక్షల 20 వేల 785 వసూలు చేశాం. కేసులలో రాజీ రుసుము కింద రూ. 2లక్షల 81 వేల 375 వసూలు చేశాం.

**ఆంధ్రజ్యోతి : కాంటాలు, కొలతల పాత్రలపై సీల్ వేస్తున్నారా ?**

**అధికారి :** వాణిజ్య వ్యాపార సముదాయాలతో పాటు రేషన్ గోదాములు, దుకాణాలతో పాటు బంగారు దుకాణాలలో తూకాలు, కొలతలకు వినియోగించే వాటిని తనిఖీలు చేస్తున్నాం. మోసాలకు పాల్పడితే యజమానులపై కేసులు నమోదు చేస్తున్నాం. సీల్ లేని వాటికి సీల్ వేసి అందిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి : బంకుల్లో డీజిల్, పెట్రోల్ కొలతల్లో తేడాల మాటేమిటి.?**

**అధికారి :** జిల్లాలో ఉన్న పెట్రోల్ బంకుల్లో ప్రతినెలా తనిఖీలు చేసి కొలతల్లో తేడాలను గుర్తిస్తున్నాం. మేము ఆకస్మిక దాడులు చేయడంతో పాటు వినియోగదారులతో పెట్రోల్, డీజిలను డబ్బాల్లో కొనుగోలు చేయించి తక్కువ వస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తున్నాం.

## డ్యాన్స్‌పై

# యువత మక్కువ

● ప్రోత్సహిస్తున్న స్టైల్ డ్యాన్స్ అకాడమీ ● 40 మందికి ఉచిత శిక్షణ



క్లాసిక్ డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు



**వేములవాడ టౌన్:** డ్యాన్స్‌పై యువత మక్కువ పెంచుకుంటున్నారు. క్లాసికల్, హిపాప్, బ్రేక్, వెస్టర్న్, ఫోక్ డ్యాన్స్‌లను నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. యువత అభిరుచికి అనుగుణంగా డ్యాన్స్ మాస్టర్‌లు యువతకు, చిన్నారులకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నారు. సుమారు 40 మంది విద్యార్థులకు డ్యాన్స్ మాస్టర్ హరీష్ ఉచిత శిక్షణను అందిస్తున్నాడు. వేములవాడ పట్టణం లోని సినారె కళామందిర్‌లో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు విద్యార్థులకు వివిధ పలు డ్యాన్స్‌ల్లో మెళకువలను నేర్పుతున్నారు. ఉచితంగా శిక్షణ ఇప్పిస్తున్నారు. శిక్షణ అందించడంపై పలువురు డ్యాన్స్ మాస్టర్‌ను అభినందిస్తున్నారు. విద్యార్థులకు ముందుగా డ్యాన్స్‌పై ఆసక్తిని గమనించి వారికి ఏ డ్యాన్స్‌పై ఇష్టం ఉంటుందో వాటిపైన శిక్షణను ఇప్పిస్తున్నారు. డ్యాన్స్ చేసేటప్పుడు బాడి లాంగ్వేజ్‌ను, ఎక్స్‌ప్రెషన్స్ ఎలా ఇవ్వాలని విద్యార్థులకు ప్రయోగపూర్వకంగా చూపించడంతో వారికి తొందరగా నేర్చుకునేందుకు వీలుగా ఉంటుందని చెబుతున్నారు. స్టైల్ డ్యాన్స్ అకాడమీ నుంచి ఇద్దరు విద్యార్థులు ఢీ జోడి కార్యక్రమంలో సైడ్ డ్యాన్సర్లుగా ఎంపికయ్యారు.

**● వెస్ట్రన్ డ్యాన్స్‌లపై మొగ్గు..**

ప్రస్తుతం యువత ఎక్కువగా హిపాప్, బ్రేక్ వంటి వెస్టర్న్ డ్యాన్స్‌లపై మొగ్గు చూపుతున్నారు. స్టైల్ అకాడమీకి చెందిన నవీన్, లక్ష్మణ్‌లు ఇద్దరూ ఢీ జోడీలో సైడ్ డ్యాన్సర్లుగా ఎంపిక కావడంతో ఎక్కువ మంది విద్యార్థులు డ్యాన్స్‌వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ఎక్కువగా హిపాప్ డ్యాన్స్‌కు ఎక్కువగా డిమాండ్ ఉండటంతో ఎక్కువ మంది విద్యార్థులు ఈ డ్యాన్స్‌పై ఆసక్తి చూపుతున్నారని డ్యాన్స్ మాస్టర్‌లు చెబుతున్నారు.

**● బాలికలకు ప్రత్యేక శిక్షణ..**

స్టైల్ అకాడమీలో బాలికలు, యువతులు కూడా ఉండటంతో మహిళ డ్యాన్స్ మాస్టర్ మౌనికతో ప్రత్యేక శిక్షణను ఇప్పిస్తున్నారు. సుమారు 18 మంది బాలికలు, చిన్నారులు, యువతులు ప్రతి రోజు డ్యాన్స్ నేర్చుకునేందుకు అకాడమీకి వస్తున్నారు. ఇందులో సీనియర్ గర్ల్స్, సీనియర్ బాయ్స్, జూనియర్ గర్ల్స్, జూనియర్ బాయ్స్‌లుగా ఏర్పాటు చేసి డ్యాన్స్ నేర్పిస్తున్నారు. గర్ల్స్ ఆరుగురు విద్యార్థులు క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకుంటున్నారు. వారికి మౌనిక ప్రత్యేక శిక్షణను ఇస్తోంది.

### ఉచితంగా శిక్షణ ఇస్తున్నాం...

● అన్నారం హరీష్, డ్యాన్స్ మాస్టర్ స్టైల్ అకాడమీ



ప్రతిరోజు 40 మందికి డ్యాన్స్ పై శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థులు మొదట ఐదు గురు మాత్రమే వుండే వారు. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పెరిగింది. గత 9 సంవత్సరాలుగా డ్యాన్స్ చేస్తు మాస్టర్‌గా పని చేస్తున్నాను. ఎక్కువగా హిపాప్, బ్రేక్,వేస్టర్న్ డ్యాన్స్‌లను ఇష్ట పడుతున్నారు.

### రాబోయే 'ఢీ' ప్రోగ్రాంకు కాంటెస్టెంట్‌గా వెళ్తాను..

● కీసరి లక్ష్మణ్, ఢీ జోడీ సైడ్ డ్యాన్సర్



ఢీ జోడి కార్యక్రమంలో సైడ్ డ్యాన్సర్‌గా ఎంపికయ్యాను. ఢీ జోడి కార్యక్రమంలో చాలా నేర్చుకున్నాను. ప్రస్తుతం రాబోయే ఢీ ప్రోగ్రాంకు కంటె స్టెంట్‌గా వేళ్లేందుకు ప్రయ త్నం చేస్తున్నాను. మా మాస్ట ర్ హరీష్ చాలా బాగా శిక్షణ ఇస్తున్నారు. కచ్చితంగా ఢీ జోడిలోకి వేళ్లేందుకే ప్రతి రోజు రిహార్సల్ చేస్తున్నాను.

### డ్యాన్స్ అంటే ఇష్టం..

● అక్షయ, డ్యాన్స్ విద్యార్థి, వేములవాడ



నాకు డ్యాన్స్ అంటే చాలా ఇష్టం. ప్రతి రోజు క్రమం తప్పకుండా డ్యాన్స్ క్లాసుకు వస్తాను. నేను క్లాసిక్ డ్యాన్స్ నేర్చుకుంటున్నాను. మా మా స్టర్ మౌనిక క్లాసిక్ డ్యాన్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. గణేష్ వేడుకల్లో ప్రోగ్రాంలు చేసేందుకు రిహార్సిల్ చేస్తున్నాం.

## కొండగట్టు ఆలయ సమాచారం

**కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు**

**మల్యాల:**

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మదర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

## సర్వీస్ రూల్స్ లేక కుంటుపడిన విద్యా వ్యవస్థ

● బోయన్నగారి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

**సిరిసిల్ల టౌన్ :** ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య 18 సంవత్సరాల నుంచి న్యాయస్థానంలో ఉండడం మూలంగా రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ కుంటుపడింది. దీని మూలంగా విద్యా వ్యవస్థలో పదోన్నతులకు అవకాశం లేకుండా పోయింది.మండల విద్యాధికారి, జూనియర్ కళాశాలల అధ్యాపకులు, ఉప విద్యాధికారులు, ఎడ్యూకేషన్ అధికారులు, డైట్ కళాశాలఅధ్యాపకులు, ప్యానల్ గ్రేడ్ హెడ్‌మాస్టర్స్‌గా పదోన్నతులు పొందే అవకాశం లేకుండా పోయింది. ప్రభుత్వ పాఠశాలల, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల మధ్య పదోన్నతుల గొడవలు న్యాయస్థానంలో ఉండడం ప్రభుత్వాలు చొరవ తీసుకోలేకపోవడం మూలంగా ఉపాధ్యాయుల్లో నైరాశ్యం నెలకొంది. ఉపాధ్యా యులుగా ప్రారంభమైన జీవితం అదే కేడర్‌లోనే పదవీ విరమణ పొందుతున్నారు.ఉపాధ్యాయుల జీవితాల్లో ఎలాంటి ఎదురుఒదుగు లేకపోవడం వలన వృత్తిపరమైన జీవితం సంతృప్తి కరంగా ఉండడం లేదు. పర్యవేక్షణ చేయాల్సిన డీఈవో, జేఎల్ఎస్ పోస్టులు ఖాళీగానే కొనసాగడంతో పర్యవేక్షణ కరువైంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఉమ్మడి సర్వీస్ రూల్స్‌పై కోర్టుల పేరుతో కాలయాపన చేయకుం డా విద్యావ్యవస్థను బాగుపరచాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి.



ఉద్యోగి వాయిస్

# మెగా ర్యాలీ కోసం కసరత్తు

**●20 రోజులుగా జన సమీకరణ, సామగ్రి సేకరణ ●ఉత్సాహం చూపుతున్న యువత**





జూనియర్ కళాశాల గ్రౌండ్ చదును చేస్తున్న సిబ్బంది, రిహార్సల్ చేయిస్తున్న పోలీసులు

**పెద్దపల్లి టౌన్ :** స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 14న ఇరువై వేల మందితో చేపట్టే జాతీయ జెండా మెగా ర్యాలీ కోసం పోలీసులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకోసం నెల క్రితం నుంచే ప్రణాళికలు రూపొందించిన ఎస్ఐ కర్రి జగదీష్ ఇందుకు ఏసీపీ సింధూశర్మ, సీఐ ఎడ్ల మహేశ్ అనుమతితో ఇరువై రోజులుగా జన సమీకరణ చేయడంలో నిమగ్నమయ్యారు. కుల సంఘాలు, ప్రైవేట్ పాఠశాలలు, మత, విద్యార్థి, పట్టణంలోని అన్ని అసోసియేషన్లతో రోజుకో సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి కార్యక్రమం నిర్వహణపై వివరించి సలహాలు తీసుకున్నారు. అందరి సహకారం అందించాలని కోరారు. జన సమీకరణకు పాఠశాలలపై ఎక్కువ దృష్టి సారించారు. జాతీయ సమైఖ్యత, సమగ్రత చాటేందుకు అందరూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో భరోసా కలిగింది. అనుకున్న జనం కంటే ఎక్కువ మంది హాజరవుతారని నమ్మకం రావడంతో సామగ్రి సేకరణపై దృష్టి సారించారు. హైదరాబాద్ నుంచి 20 వేల జాతీయ జెండాలు తెప్పించారు. ప్యాడ్స్‌కు మూడు రంగుల కలర్ వేయించారు. జూనియర్ కాలేజీ మైదానంలో విద్యార్థులతో ప్రదర్శించే జాతీయ జెండా, భారతదేశ పటం కోసం విద్యార్థులకు శిక్షణ ఇప్పించారు. కార్యక్రమం నిర్వహణకు కావాల్సిన సౌకర్యాలపై దృష్టి సారించారు. తాగు నీటి సౌకర్యం కోసం వాటర్ ప్లాంటు, సౌండ్ సిస్టం, డెకోరేషన్, అత్యవసర వైద్యం అందించేందుకు ఆర్ఎంపీల సహాయం తీసుకోనున్నారు. కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహిళా సంఘాలతో కోలాటాల ప్రదర్శనలు చేపట్టనున్నారు. కార్యక్రమ వేదికయిన కాలేజీ మైదానాన్ని ట్రాక్టర్లతో చదును చేయించారు.

ప్రదర్శనలు చేపట్టే స్థలాల్లో ముగ్గులతో మార్కింగ్ చేయించారు. శుక్రవారం శిక్షణ ఇచ్చిన విద్యార్థులను పిలిపించి ఆ రోజు చేపట్టబోయే ఇండియా మ్యాప్ జాతీయ జెండా ప్రదర్శన రిహార్సల్ చేయించారు. పాఠశాలల పీఈటీల సహకారం ఇందులో ప్రధాన పాత్ర పోషించనుంది. సవాల్‌గా తీసుకున్న ఎస్ఐ ఎందులో తగ్గకుండా విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అయితే మన భారతీయ సమైఖ్యత, సమగ్రతను చాటేందుకు అందరు చేయి కలుపుతున్నారు. జాతీయ జెండాల ర్యాలీతో మేరా భారత్ మహాన్ అంటూ పట్టణం మారుమోగనుంది. ఎటూ చూసినా మువ్వన్నెల జెండాలే రెపరెపలు కనిపించనున్నాయి. కార్యక్రమ నిర్వాహణే కాకుండా తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ర్యాలీ ఒక్క పద్దతిన నడిపించేందుకు సర్వం సిద్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్‌లో ఎక్కించే ప్రయత్నాలు కూడా చేశారు. దేశ భక్తికి సంబంధించిన అంశం కావడం వల్ల అందరు ఉత్సాహం చూపుతున్నారు. పట్టణంలోని అన్ని కుటుంబాల సభ్యులు కూడా హాజరై ర్యాలీని విజయవంతం చేయాలనే పట్టుదలతో ఉన్నారు. గత రెండు, మూడు రోజులుగా పట్టణంలో ఎక్కడా చూసినా పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టుల్లో అవినీతి

**● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్**



మాట్లాడుతున్న రఘువీర్ సింగ్

**జూలపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టు పనుల్లో భారీ అవినీతి జరిగిందని, దీనిని మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గమనించకపోవడం విడ్డూరంగా ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ విమర్శించారు. మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో కాళేశ్వరం రోడ్ల వెంట వేసిన పైపులు నేటికి దర్వనమిస్తున్నాయన్నారు. అంతేకాకుండా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనుల్లో జరిగిన అవినీతిలో కాంగ్రెసొళ్లు మునిగి పోయారని ఆయన ఎద్దేవా చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్, సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య, పొట్యాల మల్లేశం, గడ్డం నర్సింహరెడ్డి, మోహన్‌రెడ్డి, రాంరెడ్డి, లోక రవీందర్‌రెడ్డి, తాటిపెల్లి రాజలింగం, పల్లె రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి




మాట్లాడుతున్న శ్రీలక్ష్మి

**మంథని :** దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎస్సీలుగా కొనసాగుతున్న రజకులను మన రాష్ట్రంలో కూడా ఎస్సీ జాబితాలో చేర్చటానికి వర్షాకాల ఆసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశ పెట్టాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌పై రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న మహాపాద యాత్ర శుక్రవారం మంథనికి చేరుకోగా, స్థానిక రజక సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చాకలి ఐలమ్మ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు శ్రీలక్ష్మి, రజక సంఘం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌక్‌లో శ్రీలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని 18 రాష్ట్రాల్లో, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్సీలుగా ఉన్న రజకులను మిగితా రాష్ట్రాల్లో బీసీలుగా పరిగణిస్తుండంతో విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రాణించలేక పోతున్నారన్నారు. 31 జిల్లాల్లో పాదయాత్ర ముగిసిన అనంతరం హైదారాబాద్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. రజక సంఘం నేతలు కొల్లూరి కొమురయ్య, పోతరాజు పెద్ద సమ్మయ్య, శ్రీనివాస్, నాగరాజు, కొల్లూరి రాజయ్య, సమ్మయ్య, కొండపర్తి లింగయ్య, శంకర్, చంద్రగిరి లింగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'కాళేశ్వరం'తో చివరి ఆయకట్టుకు సాగు నీరు

**●అండర్ టన్నెల్‌లను పరిశీలించిన హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి చిత్ర రామచంద్రన్**



మాట్లాడుతన్న చిత్ర రామచంద్రన్

**ధర్మారం :** ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణంతో చివరి ఆయకట్టు భూములకు సాగు నీరు అందుతుందని రాష్ట్ర హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి చిత్ర రామచంద్రన్ అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండలం వేమునూర్, ధర్మారం మండలం మేడారంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ అండర్ టన్నెల్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. మొదటగా పాలకుర్తిలో నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం మేడారంలో టన్నెల్ నిర్మాణ ప్రగతిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ నిర్మాణం ఎంతో కీలమని పేర్కొన్నారు. పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాజెక్ట్ ద్వారా చాలా ఉపయోగాలు ఉంటాయని చెప్పారు. రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం విధించిన గడువులోగా పనులు పూర్తవుతాయన్నారు. ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో ప్రాజెక్టులను నిర్మిస్తుందని పేర్కొన్నారు. పాలకుర్తి, మేడారంలో అండర్ టన్నెల్‌లో సాగుతున్న పంప్‌హౌస్‌ల, లైనింగ్ పనుల నిర్మాణాల గురించి కాళేశ్వరం ప్రాజెక్ట్ డీఈఈ నర్సింగారావు ఆమెకు వివరించారు. ఆమె వెంట డీఈఈ నర్సింగారావుతో పాటు ఏఈఈలు ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**కోల్‌సిటీటౌన్:** మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం గోదావరిఖని శారదానగర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో 'మాదక ద్రవ్యాల వినియోగం - సమాజంపై వాటి దుష్ప్రభావాలు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ యూత్ ప్రాజెక్టు సమన్వయకర్త యాదవరాజు, ప్రిన్సిపాల్ కటకం అంజయ్య మాట్లాడారు. మాదక ద్రవ్యాలు మనిషి జీవితంలో చీకటిని నింపుతుందన్నారు. అలాంటి మాదక ద్రవ్యాలు చాపకింద నీరులా విద్యార్థుల నుంచి ఉన్నత స్థాయి వ్యక్తుల వరకు విస్తరించిందన్నారు.

పేద కుటుంబాల వ్యక్తులు కూడా మద్యానికి, పొగాకుకు బానిసలై చివరికి మానసిక అస్థిరత కలిగిన వారిగా మారి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారన్నారు. అలాగే మాదక ద్రవ్యాల వినియోగంపై చేసిన ఉపన్యాసాలు ఆలోచింప చేశాయి. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి శంకర్, అధ్యాపకులు నిర్మల, కవిత, రాజ్యలక్ష్మి, జుబేదా, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న యాదవరాజు

## అంధకారంలో ఫైవింక్లయిన్ చౌరస్తా

**కోల్‌సిటీటౌన్:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఫైవింక్లయిన్ చౌరస్తా కొన్ని నెలలుగా అంధకారంగా మారింది. నిత్యం రద్దీగా ఉండడంతో మంథని, యైటింక్లయిన్‌కాలనీ, ఇతర పరిసర గ్రామాలతో పాటు గని కార్మికులు వెళ్లే మార్గం, ప్రధాన కేంద్రం. అలాంటి ఈ ప్రాంతంలో కనీసం లైట్లు వెలగకపోవడం శోచనీయం. అయితే కొన్ని రోజుల క్రితం మరమ్మతులు చేస్తామని తీసుకెళ్లిన అధికార యంత్రాంగం ఇంత వరకు బాగుచేసి పెట్టింది లేదు. గత కొన్ని రోజులుగా అంధకారంలో ప్రధానమైన చౌరస్తా చీకటిగా ఉండడంతో ఈ ప్రాంతంలో అభివృద్ధి ఏ స్థాయిలో ఉందో అద్దం పడుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి వెలుగు తీసుకురావాలని కోరుతున్నారు.

## రుబెల్లా వ్యాధిపై వ్యాసరచన పోటీలు


విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

**అంతర్గాం:** పొట్యాల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాణాంతకవ్యాధి 'రుబెల్లా'పై మండలస్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో సీహెచ్ శైలజ(ప్రథమ), ఈ.రవళి (ద్వితీయ), రూప(తృతీయ) బహుమతు సాధించారు. వ్యాసరచన పోటీల్లో ఏ. సుమత(పొట్యాల) ప్రథమ, హర్షిత(ద్వితీయ), ఏ .అఖిల(తృతీయ) స్థానాలను పొందారు. చిత్రలేఖనంలో బీ వసంత్ ప్రథమ(ప్యొటాల), బీ.శివాని ద్వితీయ(అంతర్గాం), అఖిల తృతీయ స్థానాలను పొందారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డానియల్, సంతోష్‌కుమార్, హెచ్‌ఎం మనోహర్, జొన్నల రవీందర్ పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**అంతర్గాం:** రాయదండి గ్రామ పంచాయతీలోని పెద్దంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సర్పంచ్ ఆముల శ్రీనివాస్ నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీథర్మల్ విస్తరణ కోసం రేవంత్‌రెడ్డిని కలిసిన టీడీపీ నేతలు

**అంతర్గాం:** రామగుండం టీఎస్‌జెన్‌కో బీ థర్మల్ విస్తరణ కోసం అసెంబ్లీలో మాట్లాడాలని శుక్రవారం తెలంగాణ టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, శాసనసభాపక్ష నేత రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో శుక్రవారం టీఎన్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైడిపల్లి శ్యాంసుందర్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కన్నూరి సతీష్‌కుమార్ కలిశారు. రేవంత్‌రెడ్డి స్పందించి బీ థర్మల్ విస్తర కోసం అన్నీ పార్టీలు సానుకూలంగా ఉన్నాయని, అసెంబ్లీలో ఈ అంశంపై మాట్లాడుతానని హమి ఇచ్చాని సతీష్ కుమార్ తెలిపారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై టీడీపీ బలోపేతానికి చేపట్టే యాత్రను విజయవంతం చేయాలని రేవంత్‌రెడ్డి కోరారని సతీష్‌కుమార్ తెలిపారు.

## ఎన్‌టీపీసీ టౌన్‌షిప్‌లో హరితహారం

**జ్యోతినగర్:** ఎన్‌టీపీసీ పర్మినెంట్ టౌన్‌షిప్‌లో శుక్రవారం హరితహారం నిర్వహించారు. ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో జరిగిన హరితహారంలో భాగంగా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం ప్రవీణ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీవిద్య, ఎన్‌టీపీసీ జీఎంలు రవీంద్ర, జైన్, బాబ్జి, మాథ్యువర్గీస్ ఇతర అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు


విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న సీఐ గజ్జి కృష్ణ

**కోల్‌సిటీటౌన్:** సమాజంలో గుర్తింపు రావాలన్న చదువే... దేశం అభివృద్ధి సాధించాలన్నా చదువే కాబట్టి విద్యార్థులు చదువుకొని భవిష్యత్‌ను బంగారుమయం చేసుకోవాలని వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ అన్నారు. నీడ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని గాంధీనగర్‌లోని గాంధీపార్క్ ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజరైన కృష్ణ విద్యార్థులకు సాయిలీలా నిర్వాహకులు హన్సిని, అరుణ్‌గౌడ్ సమకూర్చిన నోట్‌బుక్స్ అందజేశారు. చదువు కోసం నీడ సంస్థ చేస్తున్న కృషిని మరువలేనిదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పల్లెర్ల రమేష్, దాతలు అయాన్స్ గౌడ్, నేహాగౌడ్, నీడ సభ్యులు పీ సాయికృష్ణ, అఖిల్, ఎం శ్రీకాంత్, సాయి ప్రభు, అబ్దుల్, లోకేష్, పవన్, పాఠశాల హెచ్‌ఎం రాంనిర్మలాదేవి, చల్లా ప్రవీణ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అవయవదానంపై వీటీసీలో అవగాహన

**యైటింక్లయిన్‌కాలనీ:** అవయవదానంపై శుక్రవారం ఆర్జీ-2 వీటీసీలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ మాట్లాడారు. మృతిచెందిన అనంతరం మన అవయవాలు మట్టిలో వృథాగా కలిసిపోకుండా మరొకరికి ఉపయోగపడేలా అవయవదానానికి ముందుకు రావాలని సూచించారు. అవయవాల కొరతతో సంభవిస్తున్న మరణాలను చాలావరకు అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ఈ సందర్భంగా మరణానంతరం తమ అవయవాలను దానం చేయడానికి 55మంది సింగరేణీయులు అంగీకార పత్రాలను అందజేయగా, వారికి సదాశయ ఫౌండేషన్ గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో వీటీసీ ఏజంట్ కరుణాకర్, మేనేజర్ వినోద్ కుమార్, సదాశయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పాల్గొన్నారు.


అవయవదాన అంగీకార కార్డులతో సింగరేణి కార్మికులు

## పత్తి చేన్లను సందర్శించిన ఏఓ

**అంతర్గాం:** మండలంలోని పలు గ్రామాల్లో పత్తిచేన్లను శుక్రవారం ఏఓ రాంబాబు సందర్శించారు. ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో పత్తి పైరుకు గులాబీ రంగు పురుగులు సోకాయని, రైతులను అప్రమత్తం చేసేందుకే పత్తి చేన్ల సందర్శన నిర్వహిస్తున్నట్లు ఏఓ రాంబాబు అన్నారు. గులాబీరంగు పురుగు సోకిందనే అనుమానమున్న రైతులకు తమకు సమాచారం ఇస్తే నివారణ మందులను అందుబాటులోకి తెప్పిస్తామని ఏఓ రైతులకు తెలిపారు.

## నియామకం


దేవేందర్‌రెడ్డి


రవీందర్‌రెడ్డి

**లక్ష్మీనగర్:** రెడ్డి జాగృతి జిల్లా ముఖ్య ఉపాధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన తిప్పర్తి దేవేందర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టా శ్రీనివాస్‌రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా చల్లా రవీందర్‌రెడ్డి నియమితులయ్యారు. రెడ్డి జాగృతి అభ్యున్నతికి కృషి చేస్తూ జాగృతి చేపట్టే కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తామని దేవేందర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి తెలిపారు.

## భిక్షాటన చేస్తున్న వారికి అన్నదానం చేసిన దీనబంధు

**కళ్యాణ్‌నగర్:** గోదావరిఖనిలో పలు చోట్ల భిక్షాటన చేస్తున్న యాచకులకు శుక్రవారం దీనబంధు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దీనబంధు నిర్వాహకుడు ఎం శంకర్ కుమారుడు నిహాస్ జన్మదినం సందర్భంగా బస్టాండ్, చౌరస్తా, తిలక్‌నగర్, ఓల్డ్ అశోక్ కూడలిలో తిరుగుతున్న యాచకులను చేరదీసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దీనబంధు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు రహ్మత్‌పాషా మాట్లాడుతూ ఆకలి బాధను తీర్చడానికి ఇలాంటి సేవ చేయడానికి ముందుకు వచ్చిన శంకర్‌ను అభినందించారు. మద్దెల దినేష్‌కుమార్, రాజమల్లు, కొమ్మచందు పాల్గొన్నారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

| | |
|---|---|
| మంథని | 99854 10684 |
| మంథని రూరల్ | 99854 66632 |
| కమాన్‌పూర్ | 99493 05956 |
| రామగిరి | 93901 23344 |
| ముత్తారం | 95333 44401 |

# పీహెచ్‌సీకి పెరుగుతున్న ఆదరణ

- రెండు నెలల్లో 17మంది నార్మల్ డెలివరీలు
- 500మంది గర్భిణీల నమోదు
- జిల్లాలోనే ఉత్తమ పీహెచ్‌సీగా అవార్డు


గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

**కమాన్‌పూర్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గతంలో ఎన్నడు లేనివిధంగా ఆదరణ పెరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టుతో గర్భిణీ, బాలింతలు అధిక సంఖ్యలో వైద్య పరీక్షల కోసం వస్తున్నారు. కేసీఆర్ కిట్లను ప్రవేశపెట్టడంతో గర్భిణీలు ప్రభుత్వ ఆస్పత్రిలోనే వైద్యపరీక్షలు చేసుకుంటున్నారు. రెండు నెలల్లోనే కమాన్‌పూర్ ఉమ్మడి మండలాల నుంచి 500మంది గర్భిణీల పేర్లు నమోదుచేయగా పీహెచ్‌సీలో 17మంది గర్భిణీలకు సాధారణ డెలవరీలు చేశారు. 138 మంది వైద్య పరీక్షలు చేసుకున్న గర్భిణీలకు ఆరోగ్య పరిస్థితులు అనుకూలించకపోవడంతో డెలివరి కోసం గోదావరిఖని, మంథని, పెద్దపల్లి ఆస్పత్రికి రిఫర్ చేయడం జరిగింది. వీరిలో 83మంది గర్భిణీలకు సాధారణ డెలివరీలు అయినట్లు వైద్యాధికారిని రజిని తెలిపారు. రెండునెలల్లో కమాన్‌పూర్ పీహెచ్‌సీలో ఐదుగురికి కేసీఆర్ కిట్లను పంపిణీచేయడం జరిగింది.

ప్రతి బుధ, శుక్రవారాల్లో గర్భిణీలకు వైద్య పరీక్షలతో పాటు శిశువులకు టీకాలు వేయడం జరుగుతుంది. గర్భిణీలకు ఆరోగ్య పరిస్థితులు అనుకూలించకపోతే గోదావరిఖని, పెద్దపల్లి ఆస్పత్రికి రిఫర్ చేయడం జరుగుతుంది.

పెద్దపల్లి జిల్లాలోనే కమాన్‌పూర్ పీహెచ్‌సీ ఉత్తమ అవార్డు పొందింది. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లాలోనే కమాన్‌పూర్ పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలు కావడంతో జిల్లా వైద్యాధికారి బిక్షపతి ఉత్తమ అవార్డు పొందారు.



కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

### ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తాం
**-వైద్యాధికారిని డాక్టర్ రజని**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు పకడ్బందీగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాము. వారానికి రెండు సార్లు విడతల వారీగా వైద్య పరీక్షలు నిర్వ హిస్తున్నాం. ఎల్లవేళలా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే చర్యలు తీసుకుం టున్నాం.

## క్యాట్ ఫిష్‌కాదు.. ఫంగస్‌ఫిష్

- నిర్ధారించిన మత్స్యశాఖ అధికారులు


చేపలను పరిశీలిస్తున్న మత్స్యశాఖ అధికారులు

**కమాన్‌పూర్:** మండలంలోని లింగాల శివారులోని తన పట్టాభూమిలో జడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్ ఏర్పాటు చేసిన చేపల చెరువులో పెంచుతున్నవి క్యాట్‌ఫిష్ కాదని ఫంగస్ ఫిష్ అని జిల్లా మత్స్యశాఖ అధికారులు శుక్రవారం నిర్ధారించారు. ఇటీవల జడ్పీటీసీ చేపలచెరువులో క్యాట్‌ఫిష్ పెంచుతున్నారనే ఆరోపణల మేరకు మండల పోలీసులు జిల్లా మత్స్యశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పోలీసుల సమాచారం మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం ఆదేశాలతో శుక్రవారం మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్లు సురేష్ బాబు, కృష్ణ చెరువులోని చేపలను పరీక్షించారు. ఈ చెరువులో పెంచుతున్నవి క్యాట్‌ఫిష్ కాదని, ఫంగస్ ఫిష్ అని నిర్దారణ చేశారు. అనంతరం జడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల రాజకీయ కుట్రలో భాగంగా టీఆర్ఎస్ నాయకులపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే చేప పిల్లలను పెంచుతుంటే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

## ప్రజలకు వాస్తవాలనే వెల్లడించాలి

- ఎమ్మెల్యే పుట్ట మధు


చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**మంథని:** ప్రజలకు ఎప్పుడు వాస్తవాలే చెప్పాలని వారిని మభ్యపెట్టే ప్రయత్నం చేయడం తగదని ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 4లక్షల రూపాయల చొప్పున మంజూరైన నష్ట పరిహారం చెక్కులను వారి కుటుంబాలకు శుక్రవారం ఎమ్మెల్యే మధు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రామయ్యపల్లిలో విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం దళిత కాలనీలకు ఉచితంగా విద్యుత్ ఇచ్చారని, ఇప్పుడు ఎత్తివేశారని వారి మభ్యపెడుతూ వారు ఇంకా సక్రమంగా బతుకుండా చూస్తున్నారని ఆరోపించారు. గతంలో కంటే మిన్నగా విద్యుత్ బాధిత కుటుంబాలకు పరిహారాన్ని త్వరితగతిన, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా వేగంగా తమ ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏగోళపు కమలశంకర్‌గౌడ్, ట్రాన్స్‌కో డీఈ తిరుపతి, ఏడీఈలు రాజేశ్వర్‌రావు, సంపత్‌రావు, నేతలు కొండ శంకర్, ఏగోళపు శంకర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# పల్లెపల్లెకు బీజేపీని బలోపేతం చేస్తాం

- జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల రాజేందర్

**కమాన్‌పూర్:** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని పల్లెపల్లెకు బలోపేతం చేసే దిశగా ప్రణాళిక చేపడుతున్నామని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల రాజేందర్ అన్నారు. మండల కేందంలోని ఆదివరహాస్వామి ఆలయంలోని కమ్యూనిటీ హాలులో శుక్రవారం బీజేపీ మండల కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి మాట్లాడారు. 2019లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. త్వరలో పార్టీ ఫుల్‌టైమర్స్‌ను నియమించడంతోపాటు పార్టీ బూత్‌లెవల్ కమిటీలను నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్రంలో బీజేపీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యకమాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లెందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మట్టశంకర్, జిల్లా అధికార ప్రతినిధి ఉప్పరి శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు ఇరుగురాల పోచం, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ తిరుపతిగౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు అరుణ్‌కుమార్, నాయకులు పడాల కనకయ్య, దండె లక్ష్మినారాయణ, బాకారపు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి

**మంథని(రామగిరి):** ఈనెల 21, 22 తేదిలలో సెంటినరీకాలనీలో నిర్వహించే సీఐటీయు రాష్ట్ర 14వ మహాసభను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు టి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి ఆవిర్భావం నుంచి ఎన్నో సమస్యల పై కార్మిక వర్గాన్ని మేలుకొలుపుతూ ఉద్యమాలు చేసిన ఏకైక యూనియన్ సీఐటీయూ అన్నారు. సకల జనుల సమ్మెలో వేతనాల లెక్కింపులో కార్మికులకు జరిగిన అన్యాయాన్ని బయటపెట్టింది సీఐటీయూ నాయకత్వమేనని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే కార్మికుల వారసత్వ డిమాండ్‌ను పరిష్కారించాలన్నారు. రాష్ట్ర మహాసభను స్థానిక కమ్యూనిటిహల్‌లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాడానికి కార్మికులు కలసి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు కొంరయ్య, సుధాకర్, ప్రభాకర్, ఆహ్మాద్,రాజయ్య,తిర్మాలయ్యలు పాల్గొన్నారు.

## గోకులాష్టామి వేడుక

**మంథని(రామగిరి):** మండలంలోని కల్వచర్ల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం గోకులాష్టామి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు చిన్ని కృష్ణుడి వేషధారణలతో ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మహాలక్ష్మి ఆలయంలో పూజలు

మంథని: శ్రావణ మాసం మూడో శుక్రవారం స్థానిక శ్రీ మహాలక్ష్మి ఆలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అర్చనలతోపాటు కుంకుమార్చనలు, ఓడు బియ్యం సమర్పించారు. అనంతరం వాయినాలిచ్చుకున్నారు. శ్రీ లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మజీద్ కమిటీలకు చెక్కుల అందజేత

**కమాన్‌పూర్:** మండలంలోని కమాన్‌పూర్, రొంపికుంట గ్రామాలలోని మజీద్ కమిటీ సభ్యులకు శుక్రవారం తహసీల్దార్ రాజమణి చెక్కులను అందజేశారు. టీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రంజాన్‌లో మజీద్‌ల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేశారన్నారు. ఒక్కో మజీద్‌కు 10,638 రూపాయల చొప్పున రెండు మజీదు కమిటీలకు రూ.21,276లను మంజూరు చేయగా చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు రఫీఖ్, అహ్మాద్‌ఖాన్, ముస్తాక్, ఇబ్రహీం, జమీల్‌ఉల్లాఖాన్, గౌస్, లల్లూ తదితరులు పాల్గొన్నారు.

**విలేకరుల ఫోన్ నంబర్లు**

| | | | |
|---|---|---|---|
| గోదావరిఖని | 99854 11290 | కళ్యాణ్‌నగర్ | 9985466605 |
| కోల్‌సిటీ | 97046 78933 | జ్యోతినగర్ | 98662 89001 |
| కోల్‌సిటీటౌన్ | 98495 33246 | అంతర్గాం | 94902 96195 |
| లక్ష్మీనగర్ | 93466 08052 | పాలకుర్తి | 90003 43990 |
| | | యైటింక్లయిన్‌కాలనీ | 88011 36441 |



# కల్వర్టు నిర్మించారు.. అప్రోచ్ మరిచారు

● బురదమయంగా రహదారి ● ఇబ్బందుల్లో ప్రయాణికులు




అప్రోచ్ రోడ్డు నిర్మించక పోవడంతో గుంతలు పడిన దారి, గుంతల్లో నిలిచిన నీటి నుంచి ప్రయాణిస్తున్న ఆటో

**లక్ష్మీనగర్:** గోదావరిఖని ఎల్‌బీనగర్ నుంచి మేదరి బస్తీకి వెళ్లే రోడ్డు నాలాపై కొత్తగా నిర్మించిన కల్వర్టుకు అప్రోచ్ రోడ్డు వేయకపోవడంతో ఆ ప్రాంతం అధ్వానంగా మారింది. ఇటీవల కల్వర్టు నిర్మాణం పూర్తయినప్పటికీ అప్రోచ్‌రోడ్డు నిర్మించక పోవడంతో కల్వర్టు ఇరువైపులా పెద్ద గుంతలుగా మారింది. దీంతో వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల్లో కురిసిన కొద్దిపాటి వర్షానికే ఈ ప్రాంతం బురదమయంగా మారింది. గుంతల్లో నీరు నిలువడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పక్కనే ఒక పాఠశాల ఉండడంతోపాటు సమీపంలో రెండు మూడు పాఠశాలలు ఉండడంతో నిత్యం విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. విద్యార్థుల పోషకులు పిల్లలను స్కూల్‌కు తీసుకెళ్లడం, లంచ్ బాక్స్‌లు తీసుకెళ్లేందుకు ఈ దారి నుంచే ప్రయాణిస్తున్నారు. ఈ రహదారి అధ్వానంగా మారడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే కల్వర్టు అప్రోచ్ నిర్మించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

### గుంతలతో ఇబ్బందులు

-రాంమోహన్, స్థానికుడు



నాలాపై ఇటీవలనే కల్వర్టు నిర్మాణం పూర్తయ్యింది. కానీ అప్రోచ్ రోడ్డు నిర్మించలేదు. దీంతో మట్టితో గుంతలుగా మారింది. వర్షంపడినప్పుడు ఈప్రాంతం బురదమయంగా మారుతుంది. ప్రమాదాలు జరుగుతాయని భయపడాల్సి వస్తుంది. కార్పొరేషన్ అధికారులు స్పందించి వెంటనే అప్రోచ్ నిర్మించాలి.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు

● సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్

**గోదావరిఖని:** నిషేధిత పొగాకు ఉత్పత్తులను ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకోవవడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జీత్‌దుగ్గల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. కొంత మంది వ్యాపారులు బిల్ పేపర్, జీఎస్‌టీ బిల్ కూడా కట్టి సరుకు కొనడం జరుగుతుందని, అది నేరం కాదని ఉత్పత్తులు అమ్మవచ్చు అనుకుంటున్నారని, కానీ ఎలాంటి బిల్ పేపర్ ఉన్నా నిషేధిత ఉత్పత్తులు కావడం అమ్మడం చట్టరిత్యా నేరమన్నారు. గుట్కా, ఖైని వంటి నిషేధిత ఉత్పత్తులు అమ్మిన వారిపై 'కోప్ట' చట్టం ప్రకారం ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ.3లక్షల జరిమానా లేక రెండు శిక్షలు విధించవచ్చునని తెలిపారు. ప్రజలకు అనాంరోగ్యం కలిగించే నిషేధిత ఉత్పత్తులు అమ్మేవారు మానుకోవాలని లేకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి

● ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ లెనిన్




సమావేశంలో మాట్లాడుతున్న లెనిన్

**కోల్‌సిటీటౌన్:** విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ బాలసాని లెనిన్ పిలుపునిచ్చారు. శుక్రవారం గోదావరిఖనిలో జరిగిన ఏఐవైఎఫ్ నగరశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలు చెబుతూ పబ్బం గడుపుతుందన్నారు. అనంతరం నగర సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోషిక పవన్, ప్రధాన కార్యదర్శి సుద్దాల అనురాజ్, బాలసాని ఆశిష్, గోషిక మోహన్, మార్కపురి సూర్య, సల్వాజి, మాధవరావు పాల్గొన్నారు.

## 'వర్గీకరణపై ప్రభుత్వాలు కళ్ళు తెరవాలి'

**కోల్‌సిటీటౌన్:** ఎస్‌సీ రిజర్వేషన్ వర్గీకరణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరవాలని ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి ఓదెలు అన్నారు. ఎంఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖనిలో ర్యాలీ, విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకతవంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని, కేంద్రం తక్షణమే వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో ఆమోదం తెలుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంగ మహేందర్, కే రఘు, వంశీ, యూ మహేష్, ప్రకాష్, శేఖర్, లక్ష్మి, వినిత, నవ్య, రమ్య, స్వప్న, ప్రియ, శ్వేత, హేమ పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలను వెంటనే పూర్తి చేయాలి

**లక్ష్మీనగర్:** రామగుండం కార్పొరేషన్ పరిధిలో నిరుపేద మైనార్టీలకు ఇచ్చే సబ్సిడీ రుణాలను వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కార్పొరేషన్ అధ్యక్షుడు మీర్ ఫయాజ్ అలీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం గత ఏడాది మైనార్టీలకు రుణాలు కేటాయించినప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వల్ల రుణాలు అసంపూర్తిగా ఇచ్చారని పేర్కొన్నారు. అలాగే ఈ ఏడాది లబ్దిదారులకు పూంర్తిస్థాయిలో రుణాలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**అంతర్గాం:** పొట్యాల మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఎన్‌టీపీసీ సీఎస్‌ఆర్ అందించిన నోట్‌బుక్స్‌ను శుక్రవారం 136మంది విద్యార్థులకు హెచ్‌ఎం వసుంధర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, ప్రశాంత్, రమేష్, నవీన్ పాల్గొన్నారు.

**పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లు**

| | |
|---|---|
| గోదావరిఖని ఏసీపీ | - 9440795133 |
| గోదావరిఖని వన్‌టౌన్ సీఐ | -9440795110 |
| గోదావరిఖని టుటౌన్ సీఐ | - 9440795120 |
| గోదావరిఖని ట్రాఫిక్ సీఐ | -9440795140 |

**బస్ డిపో అధికారులు**

| | |
|---|---|
| గోదావరిఖని డిపో మేనేజర్ | - 959225922 |
| గోదావరిఖని బస్టాండ్ | - 08728 -24589 |

**రామగుండం కార్పొరేషన్ అధికారులు**

| | |
|---|---|
| కమిషనర్ జాన్ శామ్‌సన్ | 9849905878 |
| ఎస్ఈ మల్లికార్జునుడు | 8333024762 |
| ఏసీపీ(టౌన్‌ప్లానింగ్) శ్యామ్‌కుమార్ | 9491054585 |
| ఆడిట్ డైరెక్టర్ చుక్కయ్య | 9491054591 |
| మేనేజర్ వెంకటేశ్వర్లు | 9491054587 |

**సినిమా గైడ్**

| | |
|---|---|
| రాజేష్ | : లై |
| ఊర్వశి | : జయజానకినాయక |
| శ్రీనివాస | : నేనే రాజు నేనే మంత్రి |
| న్యూఅశోక | : ఫిదా |

## అధిక ఉత్పత్తి సాధించిన కార్మికులకు అభినందన



ఉద్యోగులకు ప్రోత్సహక బహుమతి అందజేస్తున్న అధికారులు

**గోదావరిఖని:** ఆర్‌జీ-1 జీడీకే 2వ గనిలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి సాధించిన కార్మికులకు శుక్రవారం అధికారులు అభినందించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గురువారం నైట్ షిఫ్టులో 225 టన్నుల బొగ్గును తీసిన ఆపరేటర్ సంపత్‌రెడ్డి, మూడు షిఫ్టులో 760టన్నుల బొగ్గు నింపిన మహంకాళి అంజయ్యకు ఏజెంట్ సాంబయ్య ప్రోత్సాహకంగా నగదు బహుమతి అందజేశారు. అనంతరం మేనేజర్ గోషిక మల్లేష్ మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తితోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డిప్యూటీ మేనేజర్ వి నాయక్, అధికారులు లక్ష్మణ్‌రావు, వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, నాయకులు దాసరి మొగిలి, మేజిక్ హరి, వెంకట్ రెడ్డి, బండి ఐలయ్య, రాజయ్య,మల్లయ్య, వెంకటేష్, లక్ష్మయ్య, సమ్మయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణికి ప్రోత్సాహక బహుమతి



నిహారికకు ప్రోత్సాహక చెక్కును అందజేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

**కళ్యాణ్‌నగర్:** రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మూడవ స్థానం సాధించిన గోదావరిఖనికి చెందిన కొత్తపల్లి నిహారిక ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10వేల చెక్కును ట్రాఫిక్ సీఐ చిలుకూరి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మధ్యప్రదేశ్ రెవెన్యూ కార్యదర్శి పరికిపండ్ల నరహరి ఆదేశాల మేరకు శుక్రవారం కొత్తపల్లి నిహారిక ప్రోత్సాహకంగా రూ.10వేలు అందజేశారు. మహిళలను చులకనగా చూడవద్దని, ఆడ పిల్లలు ఏ రంగంలో తక్కువ కాదని నిహారిక నిరూపించిందని, నిహారికను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలోని ఆడపిల్లలు క్రీడారంగంలో రాణించాలని నరహరి ఆకాంక్షించారు. ఆలయ ఫౌండేషన్ ఎల్లప్పుడూ క్రీడారంగంలో రాణించిన వారికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నిహారిక ఈ నెల 12న జరిగే జాతీయ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనున్నది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఐత మోహన్‌రెడ్డి, ఐత శివకుమార్, రాగుల కిరణ్, మబ్బు నరేష్, సాముల సురేందర్, దీక్షిత్, దేవ్, కందుగుల ఆకాశ్‌కుమార్, అంజి, అఖిల్, రాజ్‌కుమార్, దుర్గ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**● జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్**


చెక్కును అందిస్తున్న రఘువీర్‌సింగ్

**జూలపలి :** పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ అన్నారు. మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన గాండ్ల రమేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.14 వేల చెక్కును శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్ అందించారు. ఈ సందర్భంగా రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద వర్గాల కోసం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. పేదవారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్య ఉద్దేశ్యంతో అనేక పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. గతంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రమేష్‌కు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య, దండె వెంకటేశ్వర్లు, ఈదుల ప్రభాకర్‌రెడ్డి, పురుషోత్తం, మల్లయ్య, రాజలింగం, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న పోలీసులు

**సుల్తానాబాద్ :** మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం జేపీఓ మేకల అశోక్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పలు ఖాళీ స్థలాలలో మొక్కలు నాటారు. గ్రామపంచాయతీ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేపీవో అశోక్, అందె గౌరయ్య విద్యార్థులు, గ్రామస్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటే ఆవశ్యకత గురించి తెలిపారు.

## బీజేవైఎం అధికార ప్రతినిధిగా వెంకటేశ్వర్లు

**కాల్వశ్రీరాంపూర్ :** బీజేపీ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని కిష్టంపేటకు చెందిన ములుకోజు వెంకటేశ్వర్లను నియమించినట్లు ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు కోట రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. యువమోర్చా బలోపేతానికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రేగడిమద్దికుంటలో పత్తి పంట పరిశీలన


పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు

**సుల్తానాబాద్ :** పత్తిపంటకు ఆశించిన గులాబీ రంగు పురుగుల నివరణ చర్యలకు వ్యవసాయ అధికారులు నడుం బిగించారు. శుక్రవారం పెద్దపల్లి ఏడీఏ జాకీర్‌అలీ ఆధ్వర్యంలోని అధికారుల బృందం మండలంలోని రేగడిమద్దికుంట తదితర గ్రామాలను పర్యటించి పత్తిపంటలను పరిశీలించింది. పత్తిపంటకు ఆశించిన గులాబీ రంగు పురుగుల ఉధృతిని గమనించారు. ఈ పురుగుల ఉధృతిని తగ్గించేందుకు తగిన నివారణ చర్యలు చేపట్టడమే కాకుండా రైతులకు తగు సలహాలు సూచనలు అందించారు.

## నీలకంఠ చెరువు ఆక్రమణదారులపై ఫిర్యాదు

**కాల్వశ్రీరాంపూర్:** మండల కేంద్రంలోని నీలకంఠ చెరువు ఆక్రమణదారులపై ఫిర్యాదు చేసేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం శుక్రవారం కలెక్టరేట్‌కు తరలివెళ్లింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాదాసి సతీష్ మాట్లాడుతూ నీలకంఠ చెరువు శిఖంలో 70 మంది అక్రమంగా కబ్జాచేసి పక్కా దుకాణ సముదాయం వేసుకున్నారన్నారు. ఈ విషయంపై నోటీసులు కూడా జారీ చేయడం జరిగిందన్నారు. మత్స్యకారులు కూడా ఏకంగా బస్టాండ్ ప్రాంతాన్ని ఆక్రమించుకొని తాత్కాలికంగా పందిళ్లు వేసుకొని చేపలు, పండ్లు అమ్ముకుంటున్నారన్నారు. సర్పంచ్‌తో పాటు ఎంపీటీసీలు పొట్యాల మొండయ్య, బంగారు లావణ్యరమేష్, ఉపసర్పంచ్ అల్లం దేవేందర్, వార్డు సభ్యులు తదితరులు కలక్టరేట్‌కు వెళ్లారు.

## ఇంటర్వ్యూ



### ఆటోమెటిక్ స్టాటర్లు తీసివేయాలి

**మల్క రాయమల్లు, ఎన్‌పీడీసీఎల్**

**రైతులకు ఎలాంటి సూచనలిస్తున్నారు?**
రైతులు తమ మోటార్లకు ఆటోమెటిక్ స్టాటర్లు తీసి వేసి ఆన్ ఆఫ్ స్టాటర్లు బిగించుకోవాలి. దీంతో కరెంటు ఆదా కావడంతోపాటు మోటార్లు కాలిపోకుండా ఉండటంతో పాటు నీటి వృధా ఉండదు.

**కరెంటు ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి?**
రైతులు కరెంటు ప్రమాదాలు జరగకుండా ప్లాస్టిక్ మీటర్‌బాక్సులు, అతుకులు లేని నాణ్యతగల వైర్లు వినియోగించుకోవాలి.

**కరెంటు వాడకం ఎంత పెరిగింది?**
వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ అందించడంవల్ల రోజు నాలుగు మోగావాట్ల కరెంటు వాడకం పెరిగింది.

- పెద్దపల్లి టౌన్

## నీతి కథలతో మానవీయ కోణం పెరుగుతుంది

**ఓదెల:** ప్రస్తుతం జనరేషన్ వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్‌ను కాలదన్నుతున్నారని, నీతికథలతో విద్యార్థుల్లో మానవీయత పెరిగి కొత్తతరం పుట్టుకొస్తుందని పాఠశాల కరస్పాండెంట్ గుర్రాల శ్రీదర్ అన్నారు. మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో శుక్రవారం మిషన్ ఎథిక్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నీతి కథలల్లో పోటీలను నిర్వహించారు. అనంతరం కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం మానవీయతకు చోటు లేకుండా పోతుందని, సాంకేతిక అభివృద్ధితో నేర ప్రవృత్తి పెరిగి నీతి, నిజాయితీ లేకుండా పోతుందని తెలిపారు. విద్యార్థుల్లో చిన్ననాటి నీతి కథలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. నీతికథల పోటీల్లో విజేతలుగా నిలిచిన సాగర్, శివతేజ, అనుశ్రీ విద్యార్థులకు ఫౌండేషన్ నుంచి నగదును పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు శేఖర్; ఉపాధ్యాయులు సాగర్, శంకర్, మల్లేశం, ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

**సుల్తానాబాద్ :** మండలంలోని గర్రెపల్లి గ్రామంలో శుక్రవారం రూ.5లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ పడాల అజయ్ భూమిపూజ చేశారు. ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు కనుకయ్య, కుమార్, కార్యదర్శి రమేష్‌బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సరుకులు అందజేత

**పెద్దపల్లి టౌన్:** స్థానిక వాకర్స్ టీం సేవా సంఘం సభ్యులు శుక్రవారం స్ఫూర్తి మానసిక పాఠశాల విద్యార్థులకు రేషన్ సరుకులు అందించారు. యాదగిరి, రాచకట్ల నరసింహస్వామి జన్మదినం సందర్భంగా మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైస్‌బ్యాగులు, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో యాదగిరి, నరసింహస్వామి, హైటెక్ శ్రీనివాస్, మల్లేశం, హనుమాన్‌సింగ్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, పిట్ట రవి, గుజ్జుల కుమార్, ప్రసాద్, పావని శ్రీను, చంద్రమౌళి, హతీక్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**పెద్దపల్లి టౌన్:** ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్న స్థావరంపై శుక్రవారం సాయంత్రం పోలీసులు దాడులు చేశారు. ఇందులో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.1800, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ జగదీశ్ తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధుడికి ఘన నివాళులు

**సుల్తానాబాద్ :** మండలంలోని గర్రెపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో స్వతంత్ర్య సమరయోధుడు బత్తిని మొగిలయ్యగౌడ్‌కు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం కౌడిన్యసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మడ్డి సాయికిషోర్‌గౌడ్ ఆధ్వర్యంలో బత్తిని మొగిలయ్యగౌడ్ వర్ధంతి కార్యక్రమాన్నినిర్వహించి, ఆయన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మొలుగూరి స్వప్న, మాధవి, నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి టౌన్ :** నగరపంచాయతీ పరిధిలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నగరపంచాయతీ కమిషనర్ సత్యతనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్, కులం, ఆదాయం ధృవీకరణ, తెలుపు రేషన్‌కార్డు జిరాక్స్‌లతో పాటు ఫొటోలతో ఈ నెల 15 లోపు నగరపంచాయతీ కార్యాలయంలోని మెప్మా విభాగంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పూర్వ విద్యార్థుల శ్రమదానం


దారి వెంట చెట్లు తొలగిస్తున్న విద్యార్థులు

**జూలపల్లి :** మండలంలోని పెద్దాపూర్ మోడల్ స్కూల్‌కు బస్సు వచ్చేందుకు ఆదే పాఠశాలకు చెందిన 2014-15 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రోడ్డు మరమ్మతు కోసం శ్రమదానం చేశారు. రోడ్డు బాగా లేకపోవడంతో పాఠశాల వరకు బస్సు రావడం లేదు. దీంతో పూర్వ విద్యార్థులు దారి వెంట నున్న ముళ్ల పొదలను తొలగించి ఆదర్శంగా నిలిచారు. వెంకటేశ్, సంపత్, రాకేష్, నాగేష్, రాజ్‌కుమార్, ప్రనిత్, నరేష్, అనిల్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత భవిష్యత్ పొందాలి

**సుల్తానాబాద్ :** మండలంలోని సుద్దాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఐడీ కార్డులను పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ నర్సింగం, సర్పంచ్ కాసర్ల అంజలిఅశోక్‌రెడ్డి, ఎంపీటీసీ ఒజ్జ సంపత్, ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్‌రావు, ఉపసర్పంచ్ ఒజ్జ సదయ్య చేతుల మీదుగా విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సుద్దాలలోని ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న గ్రామస్తులను, దాతలను అభినందించారు. విద్యార్థులు ఉన్నత భవిష్యత్ పొందాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు గ్రామస్తులను అలరించాయి. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత కొండ రవి, సతీష్, బండి మల్లికార్జున్, బొంకూరి శ్రీనివాస్, మామిండ్ల రాకేష్, గన్నమనేని రంగారవు, రమేష్ పాల్గొన్నారు.

## సినిమా గైడ్

సంగీత -ఫిదా
శ్రీనివాస- జయజానకినాయక

## నేడు నాటిన మొక్కలు రానున్న తరాల భవిష్యత్



మొక్కలు నాటుతున్న ఏసీపీ సింధూశర్మ

**పెద్దపల్లి టౌన్ :** నేడు నాటిన మొక్కలే రానున్న తరాలకు నీడనిస్తాయని ఏసీపీ సింధూశర్మ అన్నారు. మండలంలోని అప్పన్నపేటలో శుక్రవారం ఎమ్మెస్సార్ యువసేన, ఆటో యూనియన్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితహారంలో మొక్కలు నాటిన అనంతరం ఏసీపీ మాట్లాడారు. మొక్కలను పెంచేందుకు అందరు నడుం బిగించాలన్నారు. గతంలో వాతావరణంలో సమతుల్యత ఉండి సకాలంలో వర్షాలు కురిసేవన్నారు. ఇప్పుడు పట్టణాలు విస్తరించి, పరిశ్రమలు ఏర్పడి అడవులను, చెట్లను నరికివేయడంతో వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి హరితహారంలో మంచి గుర్తింపు పొందిందని తెలిపారు. జిల్లాకు మూడు లక్షల టార్గెట్ ఇచ్చారని , ఇప్పటి వరకు మూడు లక్షలపై చిలుకు మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల సహకారం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఐదు వేల మొక్కలు నాటాలనే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. చెట్లు ఎక్కడ ఎక్కువగా ఉంటే అక్కడే వర్షాలు కురుస్తాయన్నారు. పట్టణాలతో పాటు గ్రామాలను అడవుల్లా తీర్చిదిద్దేందుకు అందరు నడుం బిగించాలన్నారు. ప్రతీ ఒక్కరు ఒక మొక్క నాటి కాపాడితే జిల్లాలో ఆకు పచ్చ తోరణంగా మారుతుందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని అందరు ఉత్సహంగా తీసుకొని బాధ్యత వహించాలని సూచించారు. గతంలో నాటిన మొక్కల్లో 60 శాతం బతికించుకున్నామని, ఇప్పుడు 80 శాతం మొక్కలను బతికించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. అందరు ఆదర్శంగా తీసుకొని హరిత తెలంగాణగా నిర్మించాలని సూచించారు. మందల సత్యనారాయణరెడ్డి, రవి, కుమార్, సంతోష్, సతీష్, రాజయ్య, సరిత, లక్ష్మీ, రాధ. రాజేశ్వరి, సుజాత, స్వప్న పాల్గొన్నారు.

## జయ్యారం సర్పంచ్ సస్పెన్షన్

**ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి:** జిల్లాలోని పాలకుర్తి మండలం జయ్యారం గ్రామ సర్పంచ్ జి. రమేష్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ .ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామపంచాయతీకి చెందిన నిధులు దుర్వినియోగం చేశారనే వచ్చిన ఆరోపణల మేరకు విచారణ జరిపించారు. ఆ మేరకు పదిహేను రోజుల క్రితం అక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసి, సర్పంచ్ చెక్‌పవర్‌ను రద్దు చేశారు. ప్రస్తుతం ఆయనను విధుల నుంచి సస్పెండ్ చే శారు.

## రెవెన్యూ రికార్డులు సరిచేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఇన్‌చార్జి కలెక్టర్

**కలెక్టరేట్ :** రెవెన్యూ రికార్డులను సరి చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ బీఆర్. మీనా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. భూములను రెవెన్యూ రికార్డులలో నమోదు చేయుట, భూసేకరణ చట్టంపై వివరించారు. రెవెన్యూ శాఖలో గ్రామ స్థాయి నుంచి రెవెన్యూ రికార్డులు సరి చేయాలన్నారు. భూముల వివరాలు, 1 బీ, పహణీ, ఆన్‌లైన్ పహణీ వివరాలు తప్పులు లేకుండా చూడాలన్నారు. చనిపోయిన వారి పేర్లు ఉండకుండా చూడాలన్నారు. పహణీలోని తప్పులను సరి చేయాలన్నారు. మ్యానువల్ పహణీకి, ఆన్‌లైన్ పహణీకి సరిపోయే విధంగా సవరణలు చేయాలన్నారు. సర్వే నంబర్లు తప్పులు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం జిల్లాలోని రెవెన్యూ సిబ్బందితో కలిసి తెలంగాణ రెవెన్యూ మాస పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, మంథని ఆర్డీఓ పద్మయ్య, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# తగ్గనున్న వరి సాగు

**(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ భాగాన భారీ వర్షాలు కురవని కారణంగా నీళ్లు లేక ప్రాజెక్టు వెలవెల బోతున్నది. ఈ ప్రాజెక్టుపై ఆధారపడి పంటలు సాగు చేసే జిల్లాకు చెందిన ఆయకట్టు రైతులు ఖరీఫ్ సాగుపై ఆశలు వదులుకుంటున్నారు. దీంతో జిల్లాలో ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోనున్నది. జిల్లాలో సాగుకు యోగ్యమైన భూములు 2 లక్షల 75 వేల ఎకరాలకు పైగా ఉన్నాయి. ఇందులో వర్షాధారంగా 97,709 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. వ్యవసాయ బావులు, చెరువులు, కుంటల కింద దాదాపు 70 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ఎస్సారెస్పీ ఆయకట్టు కింద లక్షా 76 వేల ఎకరాల ఆయకట్టు భూములు ఉండగా, ఇందులో 34 వేల ఎకరాలకు వ్యవసాయ బావులు, చెరువులు, కుంటల ద్వారా సాగు నీరు అందుతున్నది. మిగతా భూముల్లో పంటలు సాగు చేయాల్సి ఉండగా, సాగు నీరు లేక ఆ భూములన్నీ బీడు వారాయి. ఎస్సారెస్పీ సాగు నీరు వస్తేనే ఈ భూముల్లో వరి సాగు చేసేందుకు నార్లు పోసుకుని కూడా రైతులు సిద్ధంగా ఉన్నారు. వరుణుడు కరుణించని కారణంగా ప్రాజెక్టులోకి నీళ్లు రావడం లేదు. ప్రాజెక్టు నీటి మట్టం 90 టీఎంసీలు కాగా, అందులో 9 టీఎంసీలు కూడా లేవు. డెడ్ స్టోరేజీ 4 టీఎంసీలు పోను మిగతా నీళ్లు ఆయా జిల్లాలకు తాగు నీటికి కూడా సరి పోవు.

గత పది సంవత్సరాలుగా ఎస్సారెస్పీ ఖరీఫ్ సీజన్ నాటికి జలకళను సంతరించుకోవడం లేదు. ప్రాజెక్టు ఎగువ భాగాన మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బాబ్లీ సహ 11 ఎత్తిపోతల పథకాల వల్ల ఎస్సారెస్పీలోని నీళ్లు రావడం లేదు. మహారాష్ట్రలో వర్షాకాలం ఆరంభంలో సాధారణంగా కురిసే వర్షాలతోనే ప్రాజెక్టు నిండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఈశాన్య రుతు పవనాల వల్ల కురిసే భారీ వర్షాల వల్లనే ఎస్సారెస్పీ నిండుతున్నది. రెండేళ్ల తర్వాత గత ఏడాది సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాల వల్ల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకోవడంతో రబీ సీజన్‌లో ఆయకట్టు భూములకు సాగు నీటిని విడుదల చేయడంతో జిల్లాలో పెద్ద ఎత్తున రైతులు వరి సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించారు. ఈసారీ సీజన్ ఆరంభంలో ముందస్తుగా మురిపించిన వర్షాలతో ఎలాగైనా ఎస్సారెస్పీ నిండుతుందని భావించిన రైతులు వరి నార్లు పోశారు. ప్రాజెక్టు నిండక పోవడంతో నీళ్లు రాని పరిస్థితి ఏర్పడింది. వరి నార్లు అన్ని మొత్తం ముదిరి పోయాయి. జిల్లాలో కూడా ఆశించిన మేరకు వర్షాలు పడక పోవడంతో వేసిన పంటలు ఎండి పోయే ప్రమాదమేర్పడింది. ఎస్సారెస్పీ నిండని కారణంగా జిల్లాకు చెందిన రైతులు పెద్ద ఎత్తున నష్ట పోవాల్సి వస్తున్నది.

వర్షాకాలం సగం ముగిసింది. గడిచిన రెండు మాసాల్లో కురిసిన వర్షాలు సాధారణ వర్షపాతానికి కూడా చేరుకోక పోగా, 23 శాతం లోటు వర్షపాతం ఉండడం రైతులను ఆందోళనకు గురి చేస్తున్నది. మున్ముందు వర్షాలు పడకపోతే సాగు చేసిన పంటల పరిస్థితి ఏమి కావాలని కలవరానికి గురవుతున్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 55 శాతం పంటలు మాత్రమే సాగయ్యాయి. జూన్‌లో సాధారణ వర్షపాతం 169.1 కాగా, 216.8 మిల్లిమీటర్ల వర్షం పడింది. జులై మాసంలో సాధారణ వర్షపాతం 303.9 మిల్లీ మీటర్లకు గాను 148.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అన్ని మండలాల్లో సాధారణాని కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యింది. జిల్లాలోనే అతి తక్కువ వర్షపాతం ధర్మారం మండలంలో నమోదయ్యింది. ఈ మండలంలో సాధారణం కంటే 50 శాతం తక్కువ వర్షాలు పడ్డాయి. రామగుండంలో 31 శాతం, కమాన్‌పూర్‌లో 8 శాతం, పెద్దపల్లిలో 25 శాతం, జూలపల్లిలో 5 శాతం, ఎలిగేడులో 23 శాతం, సుల్తానాబాద్‌లో 9 శాతం, ఓదెల మండలంలో ఒక శాతం, కాల్వశ్రీరాంపూర్‌లో 21 శాతం, ముత్తారంలో 34 శాతం, మంథని మండలంలో 35 శాతం లోటు వర్షపాతం నమోదయ్యింది. ఇప్పటి వరకు భారీ వర్షాలు పడక పోవడం వల్లనే నీటి వనరులు పూర్తి స్థాయిలో నిండ లేదు. సీజన్ ఆరంభంలో జూన్ మాసంలో వర్షాలు సమృద్ధిగా పడ్డాయి. సాధారణానికంటే అధికంగా వర్షాలు పడడంతో పలు చెరువులు, కుంటల్లోకి, వ్యవసాయ బావుల్లోకి నీళ్లు వచ్చాయి. వర్షాధారంగా సాగు చేసే పత్తి, మొక్కజొన్న, కంది, పెసర, తదితర పంటలను సాగు చేశారు. పత్తి పంట గత ఏడాది కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. 94,892 ఎకరాల్లో సాగవుతుందని అధికారులు అంచనా వేయగా 97,709 ఎకరాల్లో సాగు చేశారు. మొక్కజొన్న 11022 ఎకరాలకు 3581 ఎకరాలు మాత్రమే సాగయ్యింది.

వరి సాగు అంచనా 1,05,150 ఎకరాలకు 18,130 ఎకరాల్లో మాత్రమే సాగయ్యింది. ఆరుతడి పంటల్లో పప్పు దినుసుల సాగు తగ్గినప్పటికీ, ప్రధానంగా పండించే వరి సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉన్నది. కేవలం వ్యవసాయ బావుల కింద మాత్రమే వరి నాట్లు వేస్తున్నారు. శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నిండక పోవడంతో వరి సాగు పెరగడం లేదు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నీళ్లు లేక వెలవెలబోతున్నది. ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రాజెక్టు ఆయకట్టు భూములు సాగులోకి రావడం కష్టమే. సీజన్ ఆరంభంలో కురిసిన వర్షాలు వేసిన పత్తి పంట ప్రస్తుతానికి బాగానే ఉన్నప్పటికీ వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కొన్ని గ్రామాల్లో నీళ్లు తీసుక వచ్చి చల్లుతున్నారు. గత ఏడాది రెండు మాసాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నది. సెప్టెంబర్ నెలాఖరులో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, రిజర్వాయర్లకు జలకళ వచ్చింది. ఎస్సారెస్పీ ద్వారా రబీ సీజన్‌లో నీటిని వదిలి పెట్టడంతో కరువు తీరా పంటలు సాగయ్యాయి. వచ్చే ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో భారీ వర్షాలు పడకుంటే వేసిన పంటలు కూడా ఎండి పోయి చేతికి రాని పరిస్థితి ఏర్పడింది. భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయి.

### వరి నారు ముదిరిపోయింది

**- సాగంటి నర్సయ్య, ఖిలావనపర్తి, ధర్మారం**



నాకున్న మూడు ఎకరాల్లో వరి సాగు చేసేందుకు ఒకే చోట నారు పోశాను. పోచమ్మ వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ నిండితే తన మూడు ఎకరాల భూమికి సాగు నీరందుతుంది. కానీ చెక్ డ్యామ్ నిండ లేదు. పొలం సాగు కాలేదు. వరి నార్లు ముదిరి పోయాయి. నారు పోసేందుకు నాలుగు బస్తాలకు 3200 వందలు, మడి దున్నుటకు 600 రూపాయలు ఖర్చు చేశారు.

### చెక్ డ్యాం నీళ్లస్తలేవు

**- వెంకటేశం, కౌలు రైతు, ఖిలావనపర్తి**



గత నెలలో వర్షాలు కురియడంతో తమ గ్రామానికి ఎగువ భాగాన పోచమ్మ వాగుపై ఉన్న చెక్‌డ్యామ్ ద్వారా నీళ్లు వస్తాయని ముందుగా పొలం దున్ని 30 గుంటల భూమిలో వరి నాటు వేశాను. ఈ పొలాన్ని కౌలుకు తీసుకున్నాను. దాదాపు 5 వేల రూపాయల వరకు ఖర్చయ్యింది. ఇరవై రోజులుగా వర్షాలు పడక పోవడంతో పొలం ఎండి పోతున్నది.

# ఇన్‌చార్జి పాలనకు వంద రోజులు

**● సస్పెండ్, సరెండర్లతో హల్‌చల్ ●గొర్రెల యూనిట్ల అక్రమాల్లో ఏసీబీకి లేఖ**

**(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)**



జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పాలనకు నేటితో వంద రోజులు ముగియనున్నాయి. ఇన్‌చార్జి కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జేసీ ఎస్. ప్రభాకర్ రెడ్డి వంద రోజుల్లో తన దైన ముద్రతో పరిపాలిస్తూ హల్చల్ సృష్టిస్తున్నారు. తనపై ఎన్ని ఒత్తిళ్లు వస్తున్నా ముక్కుసూటిగా, నిస్సంకోచంగా వ్యవహరిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తున్న వారిపై మాత్రం కొరఢా ఝుళిపిస్తూనే ఉన్నారు. గడిచిన వంద రోజుల్లో వివిధ శాఖల్లో పని చేస్తున్న 12 మంది ఉద్యోగులు, ఇద్దరు సర్పంచులపై వేటు వేయగా డీఆర్‌డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, డ్వామా ఏపీడీ, తహసీల్దార్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. తహసీల్దార్‌కు, ఏడుగురు జిల్లా స్థాయి అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎన్సీడీసీ గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్‌లో జరిగిన అక్రమాలపై ఏసీబీకి లేఖ రాయడం సంచలనం సృష్టించింది. ఇదే క్రమంలో రామగుండం తహసీల్దార్‌ను బదిలీ చేయడం వైరాన్ని తీసుక వచ్చింది. ఆయన బదిలీని నిలిపి వేయాలంటూ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ లేఖ రాసినా కూడా ఇన్‌చార్జి కలెక్టర్ తలొగ్గక పోవడంతో, ఎమ్మెల్యే పలు ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. అతడు అవినీతికి పాల్పడుతున్నాడని, కొత్త కలెక్టర్‌ను నియమించాలంటూ ఆయన సీఎస్‌కు లేఖ రాయడం, ఆ కథనాలు పత్రికల్లో రావడం కలకలం రేపింది. తనపై వచ్చిన ఆరోపణలను తుడిచి వేసేందుకు వెంటనే రంగంలోకి దిగిన ఇన్‌చార్జి కలెక్టర్ ఆ కథనాలను ఆయా వర్గాలు ఖండించేలా చేశారు. మే 3న అప్పటి కలెక్టర్ అళగు వర్షిణిని ప్రభుత్వం ఆకస్మికంగా బదిలీ చేసి, ఇక్కడ జేసీగా పని చేస్తున్న ఎస్. ప్రభాకర్ రెడ్డికి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ బాధ్యతలను అప్పగించారు. డిప్యూటీ తహసీల్దార్ హోదా నుంచి అంచలంచెలుగా ఆయన పదోన్నతులు పొందుతూ వచ్చారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన తనకు ప్రభుత్వం అప్పగించిన పనులను చక్కదిద్దుతూ పోతున్నారు. గోలివాడ పంప్‌హౌస్‌కు భూములు ఇచ్చేందుకు నిరాకరించి కోర్టును ఆశ్రయించిన రైతులను ఒప్పించి భూములు ఇచ్చేలా చేశారు. కొంత మేరకు భూసేకరణ జరగాల్సి ఉండగా, త్వరలోనే పూర్తి కానున్నాయని రెవెన్యూ వర్గాలు పేర్కొంటున్నాయి. పరిపాలన పరంగా విధుల నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తున్న వారిని ఎవ్వరిని వదిలి పెట్టడం లేదు. వారిని దారికి తెచ్చేందుకు సస్పెన్షన్లు, సరెండర్లు చేస్తున్నారు. హరితహారం ముందుకు సాగడం లేదనే డీఆర్‌డీఓ, ఏపీడీని సరెండర్ చేసి ఇద్దరు ఏపీఎంలను సస్పెండ్ చేశారు. విధులకు గైర్హాజరవుతున్న నలుగురు డాక్టర్లను ఒకే రోజు సస్పెండ్ చేశారు. గొర్రెల పంపిణీ, ఉపాధిహామీ పనులు. మూడు ఎకరాల భూ పంపిణీ పథకాలు, డబుల్ బెడ్ రూముల ఇళ్ల నిర్మాణాలు ఏమాత్రం ముందుకు సాగడం లేదు. ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నా ప్రగతి కనపడడం లేదు. రెవెన్యూ శాఖలో క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం కొరవడడం వల్ల వివిధ పనుల కోసం కార్యాలయాలకు వచ్చే రైతులకు పనులు జరగడం లేదు. ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరులో పదవీ విరమణ పొందుతున్న ప్రభాకర్ రెడ్డికి పై స్థాయిలో మంచి పలుకుబడి ఉండడంతో ప్రాజెక్టుల భూసేకరణ పూర్తయ్యే వరకు ఆయననే ఇన్‌చార్జి కలెక్టర్‌గా కొనసాగించ నున్నారని ఆయా వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

### బ్రాయిలర్ ధరలు



| | వెన్‌కాబ్ | సుగుణ |
|---|---|---|
| ఫారం ధర | 85.00 | 90.00 |
| విత్‌స్కిన్ | 136.00 | 136.00 |
| స్కిన్‌లెస్ | 160.00 | 166.00 |
| బోన్‌లెస్ | 300.00 | 320.00 |

### కోడిగుడ్ల ధరలు

| | | |
|---|---|---|
| రైతు ధర | (100) | 340.00 |
| రిటేల్ | (100) | 360.00 |

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

● దంపతులకు తీవ్ర గాయాలు..
● చికిత్స పొందుతూ వివాహిత మృతి
● భర్త పరిస్థితి విషమం

**చిగురుమామిడి:** విధి వారిపట్ల చిన్నచూపు చూసింది. అప్పటివరకు వ్యవసాయ పనులు చేసుకుని ఇంటికి తిరుగుముఖం పట్టిన ఆ దంపతుల్లో ఇకరిని కారు రూపంలో మృత్యువు కబళించింది. అమ్మానాన్న ఇంటికొస్తారని ఎదురు చూస్తున్న వారి పిల్లలకు చేదు కబురందింది. ప్రమాదంలో తల్లిదండ్రులు గాయపడ్డారని.. ఆస్పత్రికి ఉన్న ఫలంగా చేరుకున్నారు. కానీ అప్పటికే అమ్మ ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయింది. మరోవైపు చావుబతుకుల మధ్య ఉన్న నాన్నను చూసి పిల్లలు తట్టుకోలేకపోయారు. అమ్మ చివరి చూపు కూడా దక్కకపోవడంతో ఆ పిల్లల రోధనలు ఆపడం ఎవరి తరమూకాలేదు. తీవ్ర విషాదం మిగిల్చిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు.. చిన్నములుకనూర్ మండలంలోని గ్రామ శివారులోగల సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓవివాహిత మృతి చెందింది. మరొకరికి తీవ్రగాయాలై పరి స్థితి విషమంగా ఉంది.

చిన్నముల్కనూర్‌కు చెందినమర్రి కొంరయ్య(45), మర్రి కళావతి (35)ఇద్దరు దంపతులు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. శుక్రవారం వారి వ్యవసాయ పొలంలోనే పనులు ముగించుకుని టీఎస్ 02 ఈ 5517 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై ఇంటికి బయల్దేరారు. ఇదే క్రమంలో టీఎస్ 02ఈయూ 3717 నెంబర్ గలకారు సబ్‌స్టేషన్ వద్దకు రాగానే వీరి కొంరయ్య వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న దంపతులిద్దరికీ తీవ్రగాయాలయ్యాయి.వెంటనే ఇద్దరినీ కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కళావతికి చికిత్స అందిస్తుండగానే మృతి చెందింది. ఆమె భర్త కొంరయ్య పరిస్థితి విషమంగా ఉంది. మృతురాలికి ముగ్గురు కుమార్తెలున్నారు. రెండు సంవత్సరాల క్రితం పెద్ద కుమార్తెకు వివాహం చేశారు. ఇంకా ఇద్దరు కుమార్తెలు పెళ్లీడు కొచ్చారు. కళావతి మృతి చెందిన సంఘటనతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.స్థానిక ఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని చర్యలు తీసుకున్నారు. ప్రమాదానికి కారణమైన కారుతో పాటు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.


ప్రమాదానికి కారణమైన కారు, నుజ్జునుజ్జయిన బైక్ (ఇన్‌సెట్లో మృతి చెందిన మర్రి కళావతి )


గాయపడిన కొంరయ్య

### ఆస్పత్రిలో భార్య శవం.. ప్రాణాపాయ స్థితిలో భర్త

చిన్నములుకనూర్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం విషాదం నింపింది. ప్రమాదంలో దంపతులిద్దరికీ గాయాలు కాగా భార్య మృతి చెందింది. భర్త ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఆస్పత్రిలో భార్యమృత దేహం, మరో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భర్త పరిస్థితిని చూసిన వారందరూ కన్నీటి పర్యంతమయ్యారు.

## ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి


బంగారి అవినాష్(ఫైల్)

**కోల్‌సిటీ:** అంతర్గాం మండలం బుగ్గరామస్వామి దేవాలయం వద్ద గతనెల 23న జరిగిన కారుబోల్తా ప్రమాదంలో గాయపడిన గోదావరిఖని గాంధీనగర్‌కు చెందిన బంగారి అవినాష్(27) హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. కారు ప్రమాదం జరిగిన రోజు ముగ్గురు మృతి చెందగా అవినాష్ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గాంధీనగర్‌లో నివాసముండే అవినాష్ తండ్రి శ్రీనివాస్ జీడీకే వన్‌ఇంక్లైన్‌లో పనిచేస్తున్నాడు. 20 రోజుల చికిత్స అనంతరం అవినాష్ మృతి చెందడం ఆకుటుంబం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈప్రమాదంలో ఇప్పటికీ నలుగురు మృతి చెందగా మరోయువకుడు చావుబతుకుల మధ్య పోరాటం చేస్తున్నాడు.

## టైర్ చక్రం విరిగి ఆటో బోల్తా

- పలువురికి గాయాలు

**క్యాలశ్రీరాంపూర్:** టైర్‌చక్రం విరిగి ఆటో బోల్తా పడగా విరిగిన టైర్‌చక్రం ఎగిరివచ్చి ఎదురుగా వస్తున్న కారుకు తగలడంతో పలువురు గాయాలైన సంఘటన మండలంలోని ఇప్పలిపల్లిలో చోటు చేసుకుంది. కాల్వశ్రీరాంపూర్ మండలానికి చెందిన ఆటో జమ్మికుంట నుంచి కాల్వశ్రీరాంపూర్‌కు వస్తుండగా మార్గమధ్యలో ఇప్పలపల్లి గ్రామంలో టైర్‌చక్రం విరిగి ఆటోనుంచి ఊడిపోయి ఆటో బోల్తా పడింది. ఊడిపోయిన టైరు వేగంగా వచ్చి రహదారిపై పోతున్న కారుకు ఢీ కొనడంతో కారు అద్దాలు పగిలి కారులో ఉన్న నూకల తిరుమల తలకు తీవ్రగాయాలైనాయి.ఆటోలో ఉన్న జాలిగం లావణ్య నడుముకు, కన్నూరి ఎల్లమ్మ నడుముకు, చేతికి తీవ్రగాయాలు వారిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు జరిపి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## ముంజంపల్లిలో ట్రాక్టర్ దహనం


దహనమైన ట్రాక్టర్

**పాలకుర్తి:** మండలంలోని ముంజంపల్లి గ్రామంలో వ్యవసాయపొలంలో ఉన్న ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారుజామున నిప్పంటించి దహనం చేశారు. గ్రామనికి చెందిన యాళ్ల దేవేందర్‌రెడ్డి ట్రాక్టర్‌ను ఐదురోజుల క్రితం బొమ్మసాని మొగిలి పొలం దున్నేందుకు కిరాయికి తెచ్చుకున్నాడు. గురువారం సాయంత్రం తన పొలంలో పనులు ముగిసిన తరువాత ట్రాక్టర్‌ను వదిలి ఇంటికి వచ్చాడు. శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు పొలంలోనే ట్రాక్టర్‌కు నిప్పుపెట్టి తగులబెట్టారు. వ్యవసాయ పనులకు వెళ్లిన కూలీలు ట్రాక్టర్ మంటలను చూసి బాధితునికి సమాచారం అందించారు. మొగిలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బసంత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా ఎస్పీ సహా మిగతా 17 మందిని సస్పెండ్ చేయాలి

● నేరెళ్ల బాధితుల డిమాండ్

**వేములవాడ:** తమను చిత్రహింసలకు గురిచేసిన జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి సహా మొత్తం 17 మంది పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని నేరెళ్ల బాధితులు డిమాండ్ చేశారు. వేములవాడలోని ఓప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెంట బానయ్య, పసుల ఈశ్వర్, కోల హరీశ్, చెప్యాల బాలరాజు, గందం గోపాల్, బత్తుల మహేశ్ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పోలీసులు పెట్టిన కరెంటు షాకులు, చిత్రహింసలకు తాము ఇప్పటికీ నడవలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. నేరెళ్ల సంఘటన జరిగి 40 రోజులు గడిచిన అనంతరం కేవలం ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేశారని, తమను చిత్రహింసలు పెట్టిన ఎస్పీపైనా, ఇతర పోలీసులపైనా చర్యలు తీసుకోలేదని అన్నారు. మంత్రి కేటీఆర్ తమతో చెప్పిన విషయాలకు, విలేకరుల సమావేశంలో మాట్లాడిన విషయాలకు పొంతన లేదని, కేవలం ఒక ఎస్ఐని సస్పెండ్ చేసి చేతులు దులుపుకుందామని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.జిల్లా ఎస్పీతో పాటు మిగతా 17 మంది పోలీసులను సస్పెండ్ చేసి వారిపై హత్యాయత్నం కేసు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, తమపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. తమకు మెరుగైన వైద్యం అందించాలని, పునరావాసం కల్పించి, నష్టపరిహారం అందజేయాలని కోరారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

**పెద్దపల్లిటౌన్:** మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురికి జూనియర్ సివిల్ జడ్జీ రాజేందర్ జైలుశిక్ష , జరిమానాలు విధించారు. ఈ నెల తొమ్మిదిన ట్రాఫిక్ ఎస్సై రవికుమార్ బస్టాండ్ వద్ద డ్రంకన్ డ్రైవ్ చేపట్టారు. బ్రీత్ ఎన్‌లైజర్ ద్వారా పరీక్షలు చేస్తుండగా ముగ్గురు పట్టుబడినట్లు తెలిపారు. వారిని జడ్జీ ముందు హాజరుపరచగా పెద్దపల్లికి చెందిన బండారి వెంకన్నకు 10 రోజులుజైలు శిక్ష, పెద్దకల్వలకు చెందిన దేవనందుల శ్రీదర్, బొంపెల్లికి చెందిన అరికిల్లా నవీన్‌కు పదిహేను వందల రూపాయల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ పేర్కొన్నారు. వాహన చోదకుడు వెంట డ్రైవింగ్ లెసెన్స్‌తో పాటు అన్ని పత్రాలు ఉండాలన్నారు. హెల్మెట్ వాడటం అలవాటు చేసుకోవాలని సూచించారు.

## పురుగుల మందుతాగి యువకుడి ఆత్మహత్య

**కాల్వ శ్రీరాంపూర్:** పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కునారం గ్రామ పరిధిలోని జాఫర్‌ఖాన్‌పేటలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆగ్రామానికి చెందిన యాదగిరి రాజేందర్(21) వివాహం చేసుకునే ఆలోచనతో రెండు లక్షలు ఖర్చు పెట్టి ఇంటికి మరమ్మతులు చేయించారు. ఈమధ్యలో రాజేందర్‌కు కిడ్నీలో రాళ్లు రావడంతో కొద్ది రోజులుగా ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నాడు. రాళ్లు కరగకపోవడంతోపాటు శస్త్ర చికిత్స చేసుకునేందుకు డబ్బులులేక తీవ్ర మనస్థాపానికిగురై శుక్రవారం పురుగుల మందు డబ్బాతో చేను వద్దకు వెళ్లాడు. సాయంత్రం చేనులో పడిఉన్న రాజేందర్‌ను చుట్టుపక్కలవారు, గొర్రెల కాపరులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి చూసేసరికి రాజేందర్ అప్పటికే మృతి చెందాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

**కోల్‌సిటీ:**గోదావరిఖనిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలోఓయువకుడు తీవ్రగాయాలపాలయ్యాడు. గోదావరిఖని మార్కండేయకాలనీకి చెందిన నంద నవీన్(35) ఫైవింక్లయిన్ నుంచి పెద్దంపేటకు వెళుతుండగా ముందు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీని వెనుక నుంచి ఢీకొట్టడంతో నవీన్‌కు తీవ్రగాయాలయ్యాయి.నవీన్‌ను గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్‌కు తరలించారు

# వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి

● 10 గంటల పాటు మృతదేహంతో ఆందోళన


ఆసుపత్రి ఆవరణలో రోధిస్తున్న బంధువులు (సుజాత మృతదేహం)

**జమ్మికుంట:** జమ్మికుంటలోని ఆస్పత్రికి గర్భసంచి ఆపరేషన్ కోసం వచ్చిన ఓమహిళ శుక్రవారం మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిందని మృతురాలి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆస్పత్రిలోని ఫర్నీచర్ ధ్వంసం చేసి మృతదేహంతో ఆందోళనకు దిగారు. జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండలం పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన మెరుగు తిరుపతి, సుజాత (35) దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. తిరుపతి గీత కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం సుజాతను గర్భసంచి ఆపరేషన్ కోసం జమ్మికుంటలోని మల్టీస్పెషాల్టీ ఆసుపత్రికి వచ్చారు. వైద్యులు గర్భసంచి ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ తర్వాత నుంచి సుజాతకు వాంతులు అయ్యాయి. ఈ విషయాన్ని బంధువులు వైద్యుల దృష్టికి తీసుకువెళ్లినా వారు ఏం కాదని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. ఐదురోజుల తర్వాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఇంటికి వెళ్లిన తర్వాత సుజాతకు పొట్ట ఉబ్బడంతో తిరిగి ఆసుపత్రికి తీసుకువచ్చారు. పొట్టలో పేగు మలక పడిందని, చిన్న ఆపరేషన్ చేస్తే సరిపోతుందని వైద్యులు తెలిపారు. గురువారం సాయంత్రం ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకువెళ్లారు. కొద్దిగంటల తర్వాత రక్తం అవసరం ఉందని, హన్మకొండకు వెళ్లి తీసుకురావాలని బంధువులకు సూచించారు. రక్తం తీసుకుని వస్తున్న బంధువులకు ఆసుపత్రి నిర్వాహకుల నుంచి ఫోన్ వచ్చింది. సుజాతను హన్మకొండ ఆసుపత్రికి అంబులెన్స్‌లో పంపిస్తున్నామని, ప్రాణానికి ప్రమాదం లేదని బంధువులకు తెలిపారు. అక్కడి వైద్యులు సుజాతను పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహంతో తెల్లవారు జామున ఆసుపత్రికి చేరుకున్న బంధువులు ఆందోళనకు దిగారు. అప్పటికే ఆసుపత్రి నిర్వాహకులు అక్కడి నుంచి జారుకోవడంతో ఆగ్రహం పట్టలేక బంధువులు ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆసుపత్రి ఆవరణలో మృతదేహంతో 10గంటల పాటు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# 'ఖని'లో గుట్కా పట్టివేత.. ముగ్గురి అరెస్టు


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ గజ్జి కృష్ణ

**కోల్‌సిటీ:** నిషేధిత గుట్కా, అంబార్‌ను విక్రయిస్తున్న ముగ్గురిని పట్టుకుని వారివద్ద నుంచి భారీ ఎత్తున అంబార్, ఎంసీలను స్వాధీనం చేసుకున్నట్టు వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ తెలిపారు. శుక్రవారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రం బీదర్ నుంచి భారీ ఎత్తున గోదావరిఖనికి గుట్కా వచ్చిందనే సమాచారంతో వన్‌టౌన్ ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో క్రైమ్ పార్టీ బృందం మారుతినగర్‌లోని పెండం సదానందంలో ఇంట్లో సోదాలు చేయగా 350 ఎంసీ, 100ప్యాకెట్ల అంబార్లను, చంద్రశేఖర్‌లో నివాసముండే మట్టపర్తి శ్రీనివాసరావు ఇంట్లో 250 ఎంసీ గుట్కా, 300 అంబార్ ప్యాకెట్లను, మార్కండేయకాలనీలో నివాసముండే తలకోట సాంబయ్య ఇంట్లో ఆరు ఎంసీ, ఆరు అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్టు, వీటి విలువ రూ.2,54, 880ఉంటుందన్నారు. వీరు కొద్దిరోజులుగా బీదర్ నుంచి ఇక్కడికి నిషేధిత గుట్కాలను, అంబర్‌లను తీసుకువస్తున్నారని, ఎవరు ఇస్తున్నారనే కోణంలో విచారణ జరుపుతున్నామని,అసలు సూత్రదారుడిని త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు. గుట్కానుపట్టుకున్న ఎస్ఐ మహేందర్, కానిస్టేబుల్ జంపయ్య, రాములుగౌడ్, సదానందం, ఏలియాలను సీఐ అభినందించారు. సమావేశంలో ఎస్ఐలు రమేష్‌బాబు, దేవయ్య, మహేందర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేరెళ్ల ఘటనపై

# డీజీపీ విచారణకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశం

**(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)**

నేరెళ్ల సమీపంలో ఇసుక లారీ ఢీకొని ఒకరు మృతి చెందడం, ఆగ్రహించిన ప్రజలు పలు లారీలను దహనం చేయడంతో పోలీసులు నేరెళ్ల, జిల్లెల్ల గ్రామస్థులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ డీజీపీచే విచారణకు ఆదేశించింది. పారదర్శకంగా విచారణ జరిపించి నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ డీజీపీని ఆదేశించడం కలకలం సృష్టిస్తున్నది. కమిషన్ ఆదేశాలతో అటు బాధితులు ఇటు విపక్షాల నేతలు సంతోషాన్ని వ్యక్తం చేస్తుంటే అధికారపక్షంలో ఏం జరగబోతున్నదోనన్న కలకలం బయల్దేరింది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రభుత్వ ఆదేశాల మేరకు కరీంనగర్ రేంజ్ డీఐజీ సి రవివర్మ విచారణ జరిపి సమర్పించిన నివేదిక మేరకు సిరిసిల్ల సీసీఎస్ ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేశారు.

### ఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్

రవీందర్‌తోపాటు థర్డ్ డిగ్రీలో పాల్గొని విచక్షణ రహితంగా బాధితులను చితకబాదిన ఎస్పీ విశ్వజిత్, మరో 18 మంది పోలీసులను సస్పెండ్ చేయాలని బాధిత కుటుంబాల నుంచే కాకుండా విపక్షాలు, వివిధ ప్రజా సంఘాల నుంచి డిమాండ్ వస్తున్నది. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సీపీఎంతోపాటు టీజేఏసీ, ఇతర ప్రజా సంఘాలు, దళిత సంఘాలు ఈ సంఘటనపై 20 రోజులపాటు ఆందోళనలు నిర్వహించి అధికార టీఆర్ఎస్ పార్టీపై, ప్రభుత్వంపై ఆరోపణల దాడిని చేసి దోషిగా ప్రజల్లో నిలిపే ప్రయత్నం చేయడంతో తెలంగాణ సర్కార్ ఇప్పటికే ఇరకాటంలో పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఇసుక మాఫియా అధికారాన్ని చెలాయిస్తూ తామే ప్రభుత్వమన్నట్లుగా వ్యవహరిస్తున్నదని సీఎంవోలో ఉన్న ఒక కీలక వ్యక్తి ఈ ఇసుక వ్యాపారం వెనుక ప్రధాన పాత్రధారిగా ఉన్నారని, మంత్రి కేటీఆర్‌కు, ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా ఈ వ్యవహారం నడవడం లేదని రాజకీయ పక్షాలు ఆరోపించాయి. కాంగ్రెస్ పార్టీ తాజాగా ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేసింది. అయితే ఇంతకు ముందే జాతీయ ఎస్సీ కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసి కమిషన్ సభ్యుడు వచ్చి స్వయంగా విచారణ జరిపేలా చూసింది.

### బాధితులను పరామర్శించిన వివిధ పార్టీల సీనియర్ నేతలు

మాజీ లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ కూడా వచ్చి బాధితులను, బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి పరామర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు వీ హన్మంతరావు, మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ మొదట ఈ సంఘటనను వెలుగులోనికి తీసుకొనివచ్చి ఉద్యమంగా రూపొందడానికి క్రియాశీల పాత్ర వహించింది. ఆ పార్టీకి చెందిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు తదితరులు కూడా బాధితులను పరామర్శించి వారికి అండగా నిలిచారు. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, సీపీఐ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి, ప్రజాఫ్రంట్ నాయకురాలు విమలక్క, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం బాధితులను పరామర్శించి ఇసుక మాఫియా వ్యవహారాలు, పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగంపై విచారణకు డిమాండ్ చేశారు. దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, మావోయిస్టు పార్టీ కూడా ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తూ టీఆర్ఎస్ నేతలే ఈ ఇసుక అక్రమ రవాణా వెనుక ఉన్నారంటూ ఆరోపించారు. అధికారంలో ఉన్న పార్టీ పెద్దల ఆదేశాల మేరకే ఇసుక రవాణాను ఇక ముందు ఎవరు అడ్డుకోకుండా చూసేందుకు ప్రజలను బెదిరించడానికే నేరెళ్ల, జిల్లెల్ల ఘటనకు బాధ్యులుగా ఆరోపిస్తూ పలువురిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ప్రజల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ఘటన అధికార టీఆర్ఎస్ పార్టీకి ముఖ్యంగా రాష్ట్ర మంత్రి వర్గంలో సిరిసిల్ల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కేటీఆర్‌కు రాజకీయంగా తీవ్ర నష్టం కలిగించడంతో ఎట్టకేలకు అధికార పార్టీ రంగంలోకి దిగింది.

### ఎంపీ వినోద్ కుమార్ పరామర్శ

వేములవాడ శాసనసభ్యుడు, కరీంనగర్‌ఎంపీ వినోద్ కుమార్ బాధితులను పరామర్శించారు. ఆ మరుసటిరోజు మంత్రి కేటీఆర్ కూడా బాధితులను కలిసి వారికి జరిగిన కష్టనష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటన విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ డీఐజీ రవివర్మ విచారణ జరిపి నివేదిక ఇవ్వగా వెంటనే సీసీఎస్ ఎస్సైని సస్పెండ్ చేశారు. అయినా ఆందోళనలు సద్దుమణగలేదు. స్వయంగా బాధితులే మంత్రి ప్రకటనతో సంతృప్తి చెందలేదని తమను థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్పీతోపాటు పోలీసులందరిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా వారిపై నమోదు చేయాలని డిమాండ్‌ను రాజకీయపక్షాలు బలంగా ముందుంచుతున్నాయి. ఇవే డిమాండ్లతో కాంగ్రెస్ పార్టీ ఎన్‌హెచ్‌ఆర్‌సీ కడపతట్టి విచారణ జరిపించాలని కోరగా కమిషన్ కూడా తీవ్రంగా స్పందించింది. తెలంగాణ డీజీపీని విచారణ జరిపించి నివేదిక సమర్పించాలని ఆదేశించడంతో ఏం జరగబోతుందోనని అటు టీఆర్ఎస్‌లోనూ, ఇటు పోలీసు వర్గాల్లోనూ కలకలం బయల్దేరింది. పోలీసుల థర్డ్ డిగ్రీ వ్యవహారం ప్రధానాంశంగా మారి ఇసుక అక్రమ రవాణా వ్యవహారం తెరమరుగవుతున్నదనే భావన కూడా ప్రజల్లో కలుగుతున్నది. అసలు ఇసుక అక్రమ రవాణా కారణంగానే ప్రజల ప్రాణాలు పోతున్నాయని ప్రభుత్వానికి 3వేల కోట్ల ఆదాయం వచ్చినా అంతకు పదింతలు అక్రమ రవాణాదారులు సంపాదిస్తున్నారని ఇందులో అధికారపక్ష నేత ప్రమేయమే అధికంగా ఉందని వీటన్నింటిపై విచారణ జరుగుతుందా లేదా కేవలం నేరెళ్ల, జిల్లెల్ల ఘటన నేపథ్యంలో 8 మందిని పోలీసులు చిత్రహింసలు పెట్టిన సంఘటనే విచారణకు నోచుకొని బాధ్యులైన పోలీసులు బలిపశువులుగా మారతారా అనేవి ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశాలుగా మారాయి.

## ఎస్పీపై చర్యలు తీసుకోవాలి

**● న్యాయం కోసం ఎక్కడికైనా వెళ్తాం ● డీజీపీని కలిసిన అఖిలపక్షం**

**హైదరాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) :** నేరెళ్ల ఘటనకు బాధ్యుడైన ఎస్పీపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నేతలు డీజీపీ అనురాగ్ శర్మను కోరారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన ప్రతి పోలీస్‌పై చట్టప్రకారం చర్యలు తీసు కోవాలని, న్యాయంకోసం తాము ఎక్కడికైనా వెళ్లేం దుకు సిద్ధమని డీజీపీకి చెప్పామన్నారు. అఖిలపక్ష నేతలు డీజీపీ అనురాగ్ శర్మను ఆయన కార్యాల యంలో శుక్రవారం కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసి డెండ్ భట్టివిక్రమార్క మాట్లాడుతూ నేరెళ్ల ఘటన జరిగి దాదాపు 40 రోజులు అవుతున్నా ఇప్పటి వరకు బాధ్యులైన పోలీస్ అధికారులు, సిబ్బందిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని అడిగామన్నారు. ఎస్పీతోసహా బాధ్యులైన సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశామన్నారు.

పోలీస్ అధికారులు కేటీఆర్ చెప్పినట్లు చేస్తున్నారని టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎస్పైని సస్పెండ్ చేసిన విషయం కేటీఆర్‌కు అందరికంటే ముందుగా ఎలా తెలిసిందని ఆయన ప్రశ్నించారు. నేరెళ్ల బాధితులకు న్యాయం చేసేందుకు గవర్నర్, రాష్ట్రపతి, ఉన్నత న్యాయస్థానం వరకు వెళ్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. బాధితుల్లో దళితులే ఎక్కువగా ఉన్నారని, వారి ఫిర్యాదుపై ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదన్నారు. స్థానిక పోలీస్‌ల నిర్లక్షంపై డీజీపీకి ఫిర్యాదు చేశామని ఆయన చెప్పారు. సీఎం నియోజకవర్గంలో ఏం జరిగినా పోలీసులు పట్టించుకోరా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఘటనపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ప్రొ. విశ్వేశ్వర్‌తోపాటు డీజీపీని కలిసిన వారిలో ఉన్నారు.

# ‘ప్రాజెక్టులు కట్టిందెక్కడ.. అడ్డుకున్నదెప్పుడు..?’

**కరీంనగర్ టౌన్:** కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రాజెక్టులు కట్టకుండా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుపడుతున్నారంటూ పదేపదే చెబుతున్న కేసీఆర్ అసలు మూడేళ్లలో మీరు ప్రాజెక్టులు కట్టింది ఎక్కడ, మేము అడ్డుకున్నదెప్పుడని, కేవలం వైఫల్యాలను, తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టీ.జీవన్‌రెడ్డి సీఎం కేసీఆర్‌పై మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడేళ్లలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన చేశారని ఆరోపించారు. శుక్రవారం కరీంనగర్ ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లన్న ప్రాజెక్టును పూర్తి చేయలేమని, 2019 ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రజలను మభ్యపెట్టేందుకే ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకమని ఎద్దేవా చేశారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణం చేసిన 32 ఏళ్లలో ఆయకట్టు కింద ఏ ఒక్కపంటకు నీరు ఇవ్వని సందర్భం లేదని



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

అన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నాలుగేళ్ళు ఖరీఫ్ పంటకు నీరు ఇచ్చి రబీకి వదలలేదని, మరో నాలుగు సంవత్సరాలు కేవలం రబీకి మాత్రమే ఎస్సారెస్పీ నీరు అందిందని చెప్పారు. 2014-15, 2015-16లో సీజన్ అనుకూలించక ఆయకట్టు చివరి భూములకు నీరందించలేనిది వాస్తవమని అన్నారు. ఎస్సారెస్పీని బలోపేతం చేసేందుకు వర్షాధారంతో కాకుండా అదనంగా నీటిని చేకూర్చాలని భావిస్తే సంతోషిస్తామన్నారు. మల్లన్నసాగర్ నీరు మెదక్‌కు పరిమితం కాదని హల్దీవాగు ద్వారా నిజాంసాగర్ వరకు తీసుకెళ్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు ఒక మెట్టుదిగొచ్చి ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ద్వారా ఎస్సారెస్పీకి 60 టీఎంసీల నీటిని తరలించాలనే సంకల్పంతో పునరుజ్జీవంకు శంకుస్థాపనచేశారని చెప్పారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ బేషజాలకు పోకుండా గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునేందుకు కడెం ప్రాజెక్టు కింద నాలుగైదు బ్యారేజీలను నిర్మించి నీటిని నిల్వ చేయాలని, అలాగే పాత డిజైన్ ప్రకారంగా ఎల్లంపల్లి నుంచి ఎస్సారెస్పీకి రివర్స్‌నీటిని పంపింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, టీపీసీసీ మహిళాకాంగ్రెస్ కార్యదర్శి గందెమాధవి మహేశ్, నాయకులు బండ శంకర్, చాడగొండ బుచ్చిరెడ్డి, గందె మహేశ్, బాశెట్టి కిషన్, తాటికొండ భాస్కర్, సుంకరి గణపతి తదితరులు పాల్గొన్నారు.

# దినఫలాలు

**అదృష్టసంఖ్యలు: 3, 8**

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

**మిథునరాశి: (మే21-జూన్21):** బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

**సింహరాశి:(జూలై24-ఆగస్ట్23):** కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

## బదిలీలను నిలిపివేయాలని వినతి

**యైటింక్లయిన్‌కాలనీ:** హెచ్‌ఎంఎస్ నాయకుల అక్రమ బదిలీలను నిలిపివేయాలని శుక్రవారం ఓసీపీ-3లో జాతీయ సంఘాల నాయకులు మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎటువంటి కారణాలు లేకుండా ఆర్జీ-1,2 ఏరియాల నుంచి ముగ్గురు నాయకులను బదిలీ చేయడం సరికాదని జాతీయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో హెచ్‌ఎంఎస్, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు రామయ్య, గోపాల్‌రెడ్డి, సోమయాజులు, ఉల్లి మొగిలి, నసీమొద్దీన్‌ఖాన్, రాజేషం పాల్గొన్నారు.

## పవర్‌ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తిపై సమీక్ష

**జైపూర్ :** పెగడపల్లి సింగరేణి విద్యుత్ ప్లాంట్ ద్వార సాధిస్తున్న విద్యుత్ ఉత్పత్తి తీరును డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ప్రవీణ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ ప్లాంట్‌ను సంధర్శించిన ఆయన అధికారులతో ఏర్పాటు చేసిన సమిక్షా సమావేశంలో ప్లాంట్ నిర్వాహణ తీరు, సాధిస్తున్న విద్యుత్ ఉత్పత్తి తదితర విషయాలపై చర్చించారు. దీనికి ముందు పవర్‌ప్లాంట్ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్లాంట్ ఎగ్జిగ్యూటీవ్ డైరెక్టర్ సంజయ్‌కుమార్ సూర్, ప్లాంట్ జనరల్ మేనేజర్ రాజేశ్‌లతో కలిసి మొక్కలు నాటారు. పవర్‌ప్లాంట్‌ను సంధర్శించిన ప్రవీణ్‌కుమార్‌కు ప్లాంట్ అధికారులు సాధరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ డీజీఎం సివిల్ సీహెచ్ రమేశ్‌బాబు, డీజీఎం పర్సనల్ సాయి కృష్ణ, స్టాగ్ కంపెనీ తరపున ఎస్‌ఎస్ జాదవ్, ప్లాంట్ మేనేజర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రియాజ్ అహ్మద్ అరెస్టు: విడుదల

**గోదావరిఖని:** హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌ను గురువారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. సింగరేణి సమ్మె సందర్భంలో తమను చంపుతానని బెదిరిస్తున్నాడని టీబీజీకేఎస్ ఆర్జీ-1 ఎలక్షన్ కమిటీ సభ్యుడు పెంచాల తిరుపతి 25.06.2017న ఇచ్చిన ఫిర్యాదుపై నమోదు చేసిన కేసులో రియాజ్‌ను అరెస్టు చూపారు. ఐపీసీ 506సెక్షన్ కింద రియాజ్ అహ్మద్‌ను అరెస్టు చేసి స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. ఈ కేసులో వన్‌టౌన్ పోలీసులు కోర్టు నుంచి అనుమతి తీసుకున్నారు. పెంచాల తిరుపతి, సికాస సానుభూతిపరుడిగా రియాజ్ అహ్మద్ వ్యవహరిస్తూ కార్మిక సంఘాల నాయకులను బెదిరిస్తున్నాడని రెండు మాసాల క్రితం ఫిర్యాదు చేశాడు. రెండు మాసాల తరువాత రియాజ్ అరెస్టుపై సింగరేణిలో చర్చ జరుగుతున్నది.

## కొనసాగుతున్న హెచ్‌ఎంఎస్ నిరసనలు



కార్మికులకు నల్ల బ్యాడ్జీలు పెడుతున్న యాదగిరి సత్తయ్య

**గోదావరిఖని:** యాజమాన్యం అక్రమ బదిలీలను ఖండిస్తూ హెచ్‌ఎంఎస్ చేపట్టిన నిరసనలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆర్జీ-1 జీడీకే 2వ గనిపై యూనియన్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ న్యాయం చేయాలని ప్రశ్నించడం నేరమా అని ప్రశ్నించారు. నిరసనలో రామస్వామి, ఎన్ గంగారాం, కోటయ్య, రాజేషం, సురేష్‌బాబు, గౌరయ్య, రాంబాబు, మల్లయ్య, కే శ్రీనివాస్, రాజేషం పాల్గొన్నారు.

## కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్చకుండా ఎన్నికలా.?

**● సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నర్సింహరావు**

**ఆంధ్రజ్యోతి, మంచిర్యాల :** కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్చకుండా, వారసత్వం అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్లడం ఏమిటని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి, బొగ్గుగని కార్మికుల 10వ వేతన కమిటి సభ్యుడు మంద నర్సింహరావు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. సింగరేణిలో ఒక ఓటు రెండు గుర్తింపులు(ఏరియా ప్రాతినిధ్యం మరియు సింగరేణి వ్యాప్త ప్రాతినిధ్యం)ఇవ్వడం సరైంది కాదని రెండు గుర్తింపులకు రెండు ఓట్లు ఉండాలని, పిట్ మీటింగ్‌లు పెట్టుకునే అవకాశం ఉండాలని కోరుతూ గత సంవత్సర కాలంగా 17 కార్మిక సంఘాలలో 15 సంఘాలు కోల్ ఇండియా మరియు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ వద్ద నాలుగుసార్లు జరిగిన చర్చల్లో చెప్పినప్పటికి ఆ విషయాలను పట్టించుకోకుండా ఎన్నికల తేదీని నిర్ణయించడం కోసం ఈ నెల 14న డిప్యూటీ సీఎల్‌సీ సమావేశం పెట్టారన్నారు. వారసత్వ ఉద్యోగాలకు సంబంధించి సింగరేణిలో సర్క్యులర్‌లు ఇచ్చి అమలు చేయకుండా ఎన్నికలు కావాలని అడగడం ఎవరికోసమని ఆయన అన్నారు. ఇప్పటికైనా సింగరేణి కార్మికులు ఆలోచించాలని, కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మారిస్తేనే కార్మికులకు మేలు జరుగుతుందని, వారసత్వ ఉద్యోగాలు ఎన్నికల ముందు సాధ్యం కాకపోతే ఆటకెక్కడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

# లాభాల్లో 30శాతం వాటా చెల్లించాలి

**● ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య**

**రెబ్బెన:** సింగరేణి కార్మికులకు లాభాల్లో 30శాతం వాటా చెల్లించాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి ఏరియా డోర్లి-1 ఓపెన్‌కాస్ట్‌పై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. వార్షిక సంవత్సరం ముగిసి అయిదు నెలలు కావస్తున్నప్పటికీ యాజమాన్యం సంస్థ లాభాలను ప్రకటించడం లేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, టీబీజీకేఎస్ నాయకులు సంస్థ వార్షిక లాభాలను, అందులో కార్మికుల వాటాగా 30శాతం చెల్లించేలా కృషి చేయాలన్నారు. నాలుగు సంవత్సరాలుగా గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ కార్మికులకు చేసింది ఏమి లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా టీబీజీకేఎస్ నాయకులు పైరవీలతో బదిలీల ప్రక్రియ చేపట్టి లక్షల రూపాయలు దండుకున్నారన్నారు. యాజమాన్యం టీబీజీకేఎస్ నాయకులకు వత్తాసు పలకకుండా సీనియారిటీ ప్రాతిపాదికన కౌన్సెలింగ్ ద్వారా బదిలీలను చేపట్టాలన్నారు. వారసత్వ ఉద్యోగాల పునరుద్ధరణలో టీబీజీకేఎస్ అనాలోచిత నిర్ణయాల మూలంగానే కోర్టులో చుక్కెదురైందని అన్నారు. టీబీజీకేఎస్ నాయకులు ఒంటెద్దు పోకడతో వారసత్వ ఉద్యోగ హక్కును సాధిస్తామని కార్మికులను మోసగించడం జరుగుతోందన్నారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ సూచనల మేరకు వారసత్వ ఉద్యోగాలను ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ టీబీజీకేఎస్ నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. సొంత ఇంటి పథకానికి గత అయిదు సంవత్సరాలుగా భ్రష్టు పట్టిందన్నారు. ఎన్నికలు సమీపించిన తరుణంలో టీబీజీకేఎస్ నాయకులకు సొంత ఇంటి పథకం గుర్తుకు రావడం ఆశ్చర్యకరం అన్నారు.



డోర్లి-1 గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సీతారామయ్య

వేజ్‌బోర్డులో సభ్యత్వం లేని టీబీజీకేఎస్ నాయకులు గనులపై వేజ్‌బోర్డు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పదో వేజ్‌బోర్డులో గతంలో కంటే మెరుగైన ఒప్పందాలను తప్పని సరిగా తీసుకువస్తామన్నా రు. రానున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో కార్మికులు తమ హక్కుల సాధనకు పోరాడే చరిత్రగల సంఘాన్ని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి ఇన్‌చార్జి చిప్ప నర్సయ్య, ప్రధానకార్యదర్శి ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షుడు బి.మొగిళి, ఫిట్ సెక్రేటరీలు నర్సింహారావ్, మధన్‌మోహన్, శ్రీనివాస్, జగ్గయ్య, క్రిష్ణమోహన్, ఆనంద్, శేషు, ఉపేందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జమెదార్ పదోన్నతులకు యాజమాన్యం అంగీకారం

**● టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్**



వెంకట్రావ్

**శ్రీరాంపూర్:** సింగరేణి కాలరీస్‌లో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న 70సెక్యూరిటీ విభాగం జమెదార్ పదోన్నతులు వెంటనే మంజూరు చేయడానికి యాజమాన్యం అంగీకరించిందని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. జమెదార్ ప్రమోషన్లను అర్హత గల సెక్యూరిటీ గార్డులకు వెంటనే ఇవ్వాలని తాము డైరెక్టర్(పా), సీఎండీని కలిసి చర్చించామన్నారు. జమెదార్ల ప్రమోషన్లు ఇవ్వడానికి సీఎండీ అంగీకరించారని, త్వరలోనే ఉత్తర్వులు జారీ అవుతాయని తెలిపారు. త్వరలోనే సొంతింటి పథకం, మెరుగైన క్యాడర్ స్కీంను అన్ని క్యాటగిరి కార్మికులకు సాధించి పెడుతామని పేర్కొన్నారు. సమావేశంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, కేంద్ర కమిటి నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, బంటు సారయ్య, కాశీరావు, మల్లారెడ్డి, వీరభద్రయ్య, మహిపాల్‌రెడ్డి, అశోక్, పానుగంటి సత్తయ్య, బండి రమేష్, నెల్కి మల్లేష్, విజయ్, పోశెట్టి, చంద్రయ్యలు పాల్గొన్నారు.

## ఎస్సార్పీ-3గనిలో ఎస్‌ఎల్‌పీ ఆర్డర్ల అందజేత

**శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ-3, 3ఏగనిలో పని చేస్తు సర్వీస్ లింక్‌డ్ అప్ గ్రేడేషన్ ప్రమోషన్లు(ఎస్‌ఎల్‌పీ)ఉత్తర్వులను శుక్రవారం జీఎం సుభాని కార్మికులకు అందజేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రమోషన్ల లేటర్లు అందజేసిన అనంతరం మాట్లాడుతూ కంపెనీ ఇచ్చిన హామీ మేరకు ఈ ఉత్తర్వులు జనవరి 1నుంచి అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఎస్‌ఓటుజీఎం సత్యనారాయణ, ఏజెంట్ విజయభాస్కర్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, గని మేనేజర్ రమేష్, ఫిట్ కార్యదర్శి గోపు రాజయ్య, డివిజన్ నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ కోర్సుల అభ్యర్థులకు రాత పరీక్షలు

**శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్ ఏరియాలోని 2016-17 సంవత్సరానికి వృత్తి శిక్షణ కోర్సుల్లో సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కార్మికుల పిల్లలకు శుక్రవారం ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను సేవా సమితి అధ్యక్షురాలు, జీఎం సతీమణి ఆస్మాసుభాని అభ్యర్థులకు ప్రశ్న పత్రాలు అందజేసి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, డీవైపీఎం ఆజ్మీర తుకారాం, సేవా సమితి కోఆర్డినేటర్ శివకుమార్, సేవా ప్రతినిధులు కొట్టె జ్యోతి, సునిత, తిరుమల, పీఆర్పీ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

## ఓపెన్‌కాస్ట్ సర్వేను అడ్డుకున్న ఇందారం గ్రామస్థులు

**జైపూర్ :** ఓపెన్‌కాస్ట్ సర్వేను ఇందారం గ్రామస్థులు జేఏసీ నాయకులతో కలిసి అడ్డుకున్నారు. ఓపన్‌కాస్ట్ గని ప్రతిపాదిత ప్రాంతంలో గల విద్యుత్ లైన్‌లో మార్పులు చేర్పులు చేయదలిచిన సింగరేణి యాజమాన్యం సదరు భూముల్లో సర్వే పనులకు సిద్ధపడటంతో గ్రామస్థులు అడ్డుకున్నారు. ఇందారం ఓపన్‌కాస్ట్ గని ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోవడం కుదురదని వ్యతిరేక కమిటి సభ్యులు పేర్కొంటున్నారు. ప్రాణాలు అడ్డుపెట్టయినా ఓసీని అడ్డుకుంటామని జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఫయాజ్ పేర్కొన్నారు. ఇందారం ఓసీకి వ్యతిరేకంగా జేఏసీ పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తుండగా విద్యావంతుల వేదిక, తెలంగాణ రైతు జేఏసీ కలిసి పోరాడటానికి ముందుకొస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మండలానికి వచ్చిన జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ఓసీ వ్యతిరేకంగా పోరాటం చేయనున్నట్లు ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రభుత్వం ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా ఇక్కడ ఓసీ ఏర్పాటుకు తీర్మానించిందని ఆరోపించారు. ఇందారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ వేధిక మీదుగా నూటికి నూరు శాతం వ్యతిరేకతను వెల్లడించినప్పటికీ ప్రభుత్వం మాత్రం ప్రజాభిప్రాయానికి మద్దతు ఇవ్వకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణి సర్వే అధికారులను అడ్డుకున్నవారిలో ఓసీ వ్యతిరేక కమిటి నాయకులు పెద్దపల్లి రమేశ్, తొగరి శ్రీనివాస్, ఎండీ జైనోద్దీన్‌తో పాటు గ్రామస్థులు ఉన్నారు.



సర్వే అధికారులతో మాట్లాడుతున్న ఓసీ వ్యతిరేక కమిటీ సభ్యులు

## 'సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై రాజీలేదు'




పవిత్రన్‌కుమార్

**ఆంధ్రజ్యోతి, మంచిర్యాల:** అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఖర్చుకు వెనుకాడేది లేదని పరిసరాల అభివృది కోసం సింగరేణి యాజమాన్యం ఈ సంవత్సరం రూ. 20 కోట్లు ఖర్చు చేస్తున్నదని సింగరేణి డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ వెల్ఫేర్ మరియు ఫైనాన్స్ జె పవిత్రన్‌కుమార్ అన్నారు.

ఆంధ్రజ్యోతితో ఆయన ప్రత్యేకంగా శుక్రవారం ఇక్కడ మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం గత సంవత్సరం కూడా రూ. 20 కోట్లకు పైగానే సీఎస్ఆర్ నిధుల (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద ఖర్చు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వంచే దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన జీఎస్‌టీ పన్ను విధానం అమలుపర్చడంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సింగరేణిలోని ఫైనాన్స్ పర్చెస్, స్టోర్స్, సివిల్‌కు సంబంధించిన అధికారులకు, ఇతర సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామన్నారు.

జీఎస్‌టీ అమలు చేయడంలో సింగరేణి అన్ని సంస్థలకంటే ముందుందని పేర్కొన్నారు. సింగరేణిలో ఇప్పటికే హరితహారం కార్యక్రమంలో భాగంగా రెండు విడతల్లో భారీగా మొక్కలను నాటామన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని సింగరేణి ఏరియాల్లో భారీగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సింగరేణిలో నాటిన ప్రతీ మొక్కను రక్షించుకునే దిశలో యాజమాన్యం ముందుకు పోతుందన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతూనే ఉందని, పర్యావరణ పరిరక్షణలో సింగరేణి ముందుందని ఆయన పేర్కొన్నారు.



# అంజన్న భక్తులకు ఆదరణ కరువు

● నిత్యం 50 మంది భక్తులకే అన్నదానం ● వెనుదిరుగుతున్న వందలాది మంది ● రూ.కోట్లాది ఆదాయం ఉన్నా అందని అన్నప్రసాదం

**మల్యాల:** భక్తుల పాలిట కొంగు బంగారంగా విలసిల్లుతున్న రామ భక్తుడు.. ఆపదలు గట్టెక్కించే కొండగట్టు అంజన్న అన్నప్రసాదం దొరకక భక్తులు వెనుదిరుగు తున్నారు. రూ.కోట్లాది ఆదాయం సమకూరుతున్నప్పటికీ కొందరికే అన్న ప్రసాద భాగ్యం లభించడంతో నిత్యం వందలాది మంది భక్తులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం రాష్ట్రంలోనే అతి పెద్ద 4వ ఆలయంగా నిత్యం భక్తులతో రద్దీగా ఉంటుంది. దేవస్థానం పరిధిలో భక్తుల దర్శనానంతరం 50 మందికి అన్న ప్రసాదం అందజేస్తుంటారు. ప్రతి మంగళ, శనివారల్లో 100 మందికి, మిగతా రోజుల్లో 50 మందికి అన్నదాన సౌకర్యం కల్పించారు. వేలాదిగా వచ్చే భక్తులకు ఈ సౌకర్యం ఏమాత్రం సరిపోవడం లేదు. భక్తులకు అందజేసే అన్నదాన టిక్కెట్లలో దాదాపుగా 15 నుంచి 20 టికెట్లు ప్రతిరోజు అక్కడ పనిచేసే సిబ్బందికే కేటాయిస్తారు. దీని ప్రకారం ప్రతి మంగళ, శనివారాల్లో 80 నుంచి 85, మిగతా రోజుల్లో 30 నుంచి 35 మంది భక్తులకే అన్న ప్రసాదం అందుతుంది. ఈ అన్న ప్రసాదం కోసం ఉదయం 8 గంటల నుంచి వేచి చూస్తే 11 గంటల తరువాత టిక్కెట్లు అందజేస్తుండటంతో ఇబ్బందులు పడక తప్పడం లేదు.

## అన్నదానం పరిమితి పెంచే ఆలోచన ఉంది..: పి.అమరేందర్, కార్య నిర్వాహణాధికారి



అన్నదానం పరిమితి పెంపు ఆలోచనలో ఉన్నాం. అన్నదానం కోసం భక్తులు సమర్పించే విరాళాలకు ఆదాయపు పన్ను మినహాయింపు 80(జి) కోసం ప్రయత్నిస్తు న్నాం. త్వరలోనే ఆదాయపు పన్ను మినహాయింపు వచ్చే అవకాశం ఉంది. అది రాగానే విరాళాలు విరివిగా వస్తాయని అంచనా వేస్తున్నాం. అన్నదాన పరిమితి పెంచుతాం.




అన్నదాన టిక్కెట్ల కోసం వేచి ఉన్న భక్తులు

## అన్నదానం కోసం రూ.కోటిపైనే డిపాజిట్లు..

కొండగట్టు అంజన్న దేవస్థానంలో నిర్వహించే అన్నదానం కోసం బ్యాంకుల్లో దాదాపు రూ.కోటికిపైనే డిపాజిట్లు ఉన్నాయి. ఆ డిపాజిట్లపై వచ్చే వడ్డీల సొమ్ముతోనే ప్రస్తుతం భక్తులకు అన్నదానం అందిస్తున్నారు. ప్రతి నెలా రూ.1 లక్షా 50 వేలు ఖర్చు అవుతుండగా, దేవస్థానానికి మాత్రం రూ.లక్షల్లో ఆదాయం సమకూరుతున్నప్పటికీ అన్నప్రసాదం అందని ద్రాక్షలా మారింది.

## అన్నప్రసాదం పరిమితి పెంచాలి...

ప్రస్తుతం భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాదం కొందరికే లభిస్తుండటంతో మరింత పెంచాలని భక్తులు కోరుతున్నారు. ప్రతి మంగళ, శనివారాల్లో 200లు, ఆపై నిత్యం వంద మందికి ఆలయ సిబ్బంది కాకుండా పెంచాల్సిన అవసరం ఉంది. ఇలా పరిమితి పెంచడం వల్ల విరాళాలు కూడా ఎక్కువగా ఇచ్చే అవకాశం ఉంది. దేవస్థానం అధికారులు దీనిపై దృష్టిసారించాని అంజన్న భక్తులు కోరుకుంటున్నారు.





అన్నదాన సత్రం

---

మేడారం చెరువు వద్ద పనులు వేగవంతం

చెరువులో నీరు ఖాళీ

తవ్విన రోడ్డు పూడ్చివేత

మేడారం చామనపల్లి రాకపోకలు ప్రారంభం

ఎల్లంపల్లి పైపులైన్ నిర్మాణానికి

# కసరత్తు...

**ధర్మారం:** ధర్మారం మండలం మేడారం చెరువు కట్ట సమీపంలో అసంపూర్తిగా వదిలేసిన ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పైపులైన్ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. చెరువు సమీపంలో గతంలో వేసిన పైపులైన్‌ను వెలికితీశారు. అక్క డి నుంచి నేరుగా చెరువులోకి ఎల్లంపల్లి నీటిని నింపడానికి అధికారులు కస రత్తు చేస్తున్నారు. 2005లో ఎల్లంపల్లి పైపులైన్ నిర్మాణంలో భాగంగా చెరు వు కట్ట వద్ద పైపులైన్ నిర్మాణాన్ని నిలిపివేశారు. ఆ సమయంలో చెరువులో నీటి సామర్థ్యం అధికంగా ఉండడంతో కట్ట వరకు నిర్మాణం పూర్తి చేసి వదిలేశారు. చెరువు అవతలి నుంచి ఎల్లంపల్లి పంప్‌హౌస్ నుంచి పైపులైన్ నిర్మాణాన్ని చేపట్టారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కింద ఆరు పంప్‌హౌస్ నిర్మాణాల పనులకు శ్రీకారం చుట్టారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి రామగుండం మండలం వేంనూర్, ధర్మారం మండలం మేడారం, గంగాధర మండలం నారాయణాపూర్, కొడిమ్యాల మైసమ్మ చెరువు, పోతారం, సూరంపేట చెరువు నుంచి కొడిమ్యాల షాజుల్‌నగర్, జోగాపూర్, బండపల్లి, రుద్రంగి, చందుర్తి వరకు పైపులైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తారు. గతేడాది అక్టోబర్, నవంబర్‌లో ఎల్లంపల్లి నీటిని విడుదల చేసి చెరువులను నింపారు. చెరువులన్ని నీటితో కళకళలాడాయి. చెరువు కింద బీడుగా ఉన్న పంట పొలాలను రైతులు సాగులోకి తీసుకువచ్చారు. వర్షాలు కూడా అనుకూలించడంతో రైతులు అధిక దిగుబడిని సాధించారు. అనంతరం ప్రాజెక్ట్ పరిధిలోని చెరువుల వద్ద పలు మరమ్మతు పనులు ఉండడంతో నీటిని నిలిపివేసి పనుల పూర్తిపై అధికారులు దృష్టి సారించారు.

ధర్మారం మండలం మేడారం చెరువు వద్ద అసంపూర్తిగా వదిలేసిన పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టారు. అధికారులు చెరువుకు గండి పెట్టి నీటిని తొలగించారు. పనులు వేగవంతంగా సాగుతున్నాయి. బాలింత గండి వద్ద నేరుగా ఎల్లంపల్లి నీటిని పైపుల ద్వారా చెరువులో నింపడం, అసంపూర్తి పనుల పూర్తికి అధికారులు కసరత్తులు చేస్తున్నారు. మేడారం చెరువులోకి నేరుగా నీటిని పంపింగ్ చేయడానికి పైపులైన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## ప్రారంభమైన రెండు గ్రామాల రాకపోకలు

మేడారం వద్ద ఎల్లంపల్లి పైపులైన్ నిర్మాణాన్ని చెరువు పక్క నుంచి చేపట్టారు. ఇటు వైపు నుంచి నేరుగా ఎల్లంపల్లి నీటిని మేడారం చెరువులోకి మళ్లించడానికి పైపులైన్‌ను రెండు వరుసలుగా వేశారు. అదే మార్గంలో మేడారం, చామనపల్లి రోడ్డును తవ్వారు. గతేడాది చెరువును ఎల్లంపల్లి నీటితో నింపారు. ప్రస్తుతం గతంలో పైపులైన్ డిజైన్ ప్రకారంగానే అసంపూర్తిగా చేసి వదిలేసిన పైపులైన్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అధికారులు పనుల చేపట్టారు. చెరువులోకి నీటి వదలడానికి తీసిన రోడ్డును అధికారులు పూడ్చి వేసి రోడ్డును బాగు చేశారు. దీంతో మేడారం, చామనపల్లి గ్రామాల ప్రజల రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఏడాది కాలంగా మేడారం, చామనపల్లి గ్రామాలకు వెళ్లే ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదకరంగా ఉండడంతో ధర్మారం, కటికెనపల్లి మీదుగా వెళ్లారు. ప్రస్తుతం గతంలో ఉన్న రోడ్డు బాగు చేయడంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చెరువు కట్ట మట్టిని తొలగిస్తున్న ఎక్స్‌కావేటర్



మేడారం వద్ద అసంపూర్తి పైపులైన్ పనులు

# ప్రజలకు అందని సేవలు

- గ్రామపంచాయితీల్లో కార్యదర్శుల కొరత
- 28 గ్రామాలకు 8 మంది కార్యదర్శులే
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ప్రజల సమస్యలు పట్టించుకోని పాలకులు

**వేములవాడ టౌన్ :** కొత్త రాష్ట్రం వచ్చింది, కొత్త జిల్లాలు వచ్చాయి కానీ ప్రజల సమస్యలు, బాధలు మాత్రం తగ్గలేదు. కొత్త రాష్ట్రంలో ప్రజల కష్టాలు తీరుతాయి అనుకున్న ప్రజలకు నిరాశ ఎదురైంది. పంచాయతీల్లో కార్యదర్శుల కొరతతో క్షేత్రస్థాయిలో పాలన పడకేసింది. వేములవాడ పాత మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు గాను 8 మంది కార్యదర్శులు మాత్రమే ఉండటంతో వారు ఏ గ్రామంలో ఉంటారో తెలియక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల కు ప్రతి రోజు రాక పోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగు నీటి సమ స్యలు పేరుకుపోయి పల్లెల ప్రగతి కనిపించకుండా పోతోంది. దీంతో పల్లెల్లో ప్రజలు పుట్టెడు సమస్యలతో సతమతమవుతు న్నారు. ముందస్తు ఎన్నికలు నిర్వహిస్తానంటున్న గ్రామాల సమస్యలు మాత్రం పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం పల్లెలపై దృష్టి పెట్టి కార్యదర్శుల కొరతను తీర్చాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

**ఒక్కో కార్యదర్శికి 3 గ్రామాలు...**

వేములవాడ పాత మండలవ్యాప్తంగా మొత్తం 28 గ్రామా లున్నాయి. 28 గ్రామాలకుగాను 8 మంది కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. ఒక్కో కార్యదర్శికి 3 నుంచి 4 గ్రామాలు ఇన్‌చార్జి ఇవ్వడంతో కార్యదర్శులు గ్రామాల్లోని సమస్యలపై సరైన దృష్టి పెట్టక పనిభారం పెరిగి సతమతమవుతున్నారు. గ్రామాల్లో పాలన వ్యవహారాలు పర్యవేక్షించడంలో కార్యదర్శులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పలు గ్రామాల్లో ఇప్పటివరకు ప్రజలు తమ కార్యదర్శి ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నా.. సమస్యలు చెప్పుకో వాలన్న కార్యదర్శులు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షకాలం కావడంతో గ్రామాల్లో పారి శుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురుగు కాలువలు, క్లోరినేషన్, పన్నుల వసూలు, తాగునీటి సరఫరా వంటి సమస్యలపై కార్య దర్శులు దృష్టి సారించలేకపోతున్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక్క కార్యదర్శిని నియమిస్తే పల్లెల్లో అనుకున్న ప్రగతి సాధించవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రతి గ్రామంలో పుట్టెడు సమస్యలు...**

వేములవాడ మండలంలోని 28 గ్రామాల్లో ప్రతి గ్రామంలో పుట్టెడు సమస్యలున్నాయి. ము ఖ్యంగా పారిశుధ్యంపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు మాత్రం చుట్టపు చూపుగా వచ్చి గ్రామాల్లో క్లోరినేషన్, పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెబుతున్నా అవేవీ నెరవేరడం లేదు. కొన్ని గ్రామాల్లో చిన్న పాటి వర్షానికి కూడా రోడ్లపై నీరు నిలువడంతో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా వేసేవారు కరువయ్యారు. అధికారులు ప్రతి రోజు ఒక్క గ్రామాన్ని విజిట్ చేస్తే సమస్యలు తెలిసే అవకాశం ఉంటుంది. కార్యాలయంలో కూర్చుంటే తమ సమస్యలు పరిష్కారం కావని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### 20 మంది కార్యదర్శులను నియమించాలి...

**● బుర్ర శేఖర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి, సంకెపెల్లి**



సమైక్యపాలనలో కూడా 28 గ్రామాలకు 9 మంది కార్యదర్శులు ఉండేవారు. కానీ టీఆర్ఎస్ పాలనలో గ్రామానికో కార్యదర్శి వస్తాడని అనుకున్నాము. సంకెపెల్లి గ్రామానికి చెందిన కార్యదర్శికి కూడా 3 గ్రామాలు ఇన్‌చార్జీగా ఉండటంతో పని భారం ఎక్కువగా ఉంటోంది. ప్రతి గ్రామానికి ఒక్క కార్యదర్శిని తప్పకుండా నియమించాలి. టీఆర్ఎస్ నాయకులు ప్రజల్లోకి వచ్చి ఓట్లు ఎలా అడుగుతారో చూస్తాం. ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసింది. మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. పాలకులు దృష్టి పెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాలి.




### కార్యదర్శుల కొరతపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

**● వేణుగోపాల్, ఎంపీడీవో వేములవాడ**



వేములవాడ మండలంలోని గ్రామ పంచాయతీల్లోని కార్యదర్శుల కొరతపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ముఖ్యంగా గ్రామ పంచాయతీల్లో సఫాయిల కొరత ఎక్కువగా ఉంది. సరైన సమయంలో వేతనాలు అందకపోవడంతో సఫాయి వాళ్ల పనికి రావడం లేదు. దీంతో గ్రామాల్లో పారిశుధ్యం కుంటుపడుతోంది. 28 గ్రామాలకు 8 కార్యదర్శులు ఉన్నారు. ఒక్కరికి 3, 4 గ్రామాలు ఉండటంతో పనిభారం పెరిగింది. హరితహారంలో మొక్కలు నాటేందుకు వెళ్లిన ప్రతి గ్రామంలో పారిశుధ్యంను పరిశీలిస్తున్నాం.

# ప్రత్యేక తరగతులతో 'క్రీ'డల్'

- ఆగస్టు 1 నుంచి 3 ఆర్స్(రీడింగ్,రైటింగ్,ఆర్థోమెటిక్)పై తరగతులు
- ఈ రెండు నెలల పాటు పీఈటీలకు పీరియడ్లు ఉండవని ఆదేశాలు
- ఇదే సమయంలో ఎస్‌జీఎఫ్ క్రీడలు



ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు 3 ఆర్స్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**కరీంనగర్ స్పోర్ట్స్:** వ్యాయామ విద్యను ఎప్పుడు ఏదో ఒక సమస్య పట్టిపీడిస్తూనే ఉంది. ఈసారి ప్రత్యేక తరగతులు క్రీడా పోటీలకు ఆటంకంగా మారుతున్నాయి. ఈ ఏడాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చదవలేని విద్యార్థుల కోసం ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యా శాఖ ఆదేశించింది. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఈ తరగతులు నిర్వహించనున్నారు. ఇదే ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో అండర్-14, 17 పాఠశాలల క్రీడలను నిర్వహించాలని రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్ణయించింది. ఈ క్రమంలో క్రీడా పోటీలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేయాలి. మరో వైపు ప్రత్యేక తరగతులపేరుతో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను క్రీడలకు అనుమతించేది లేదని చెబుతున్నారు. దీంతో పీఈటీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**● పాఠశాలల్లో క్రీడలు ఆడేదేట్లా..?**

ఉన్నత పాఠశాలల్లో అండర్-14, 17 విభాగాల్లో బాల బాలికలు అధికంగా 6 నుంచి 9వ తరగతి వరకు ఉంటారు. వీరికి మధ్యాహ్నం 2.45 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ సమయంలో పాఠశాలల్లో క్రీడలు ఆడించొద్దని ఆదేశించడంతో సమస్య ఏర్పడింది. వివిధ పోటీలకు విద్యార్థులను సిద్ధం చేయాల్సిన సమయంలో పీడీలు, పీఈటీలు క్రీడా పీరియడ్‌లు లేక ఖాళీగా ఉండాల్సి వస్తుంది. పాఠశాల సమయం ముగిసిన తర్వాత విద్యార్థులకు ఆడించడం ఇబ్బందికరంగా ఉంటుందని పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పాఠశాలకు సమీప గ్రామాల నుంచి విద్యార్థులు వస్తుంటారని, పాఠశాల సమయం తర్వాత క్రీడల్లో శిక్షణనిస్తే వారు ఇంటికి వెళ్లే సరికి రాత్రి అవుతుందని చెబుతున్నారు. పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) మండల, జోన్ స్థాయి క్రీడా పోటీలను ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని, జిల్లా స్థాయి పోటీలను సెప్టెంబర్ 15వ తేదీ లోపు నిర్వహించాలని జిల్లా పాఠశాలల క్రీడల సమాఖ్య నిర్ణయించింది. ప్రత్యేక తరగతులు, క్రీడా పోటీల నిర్వహణ ఒకే సమయంలో జరగకుండా విద్యా శాఖాధికారులు ప్రత్యామ్నాయం ఆలోచించాలని పలువురు కోరుతున్నారు.

### క్రీడా షెడ్యూల్ దెబ్బతింటుంది...


**● కడారి రవి, పెటా టీఎస్ జిల్లా అధ్యక్షుడు**



అన్ని ఉన్నత పాఠశాలల్లో చివరి 3 పీరియడ్స్‌ను 60 రోజుల పాటు 3 ఆర్స్‌కు కేటాయించడం బాధాకరమైన విషయం. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ముఖ్యమే అన్న విషయం ప్రభుత్వం గమనించాలి. చివరి మూడు పీరియడ్స్‌లో విద్యార్థి చదువుతూ రాస్తూ ఉంటే మరి ఆటలెప్పుడు ఆడాలి. విద్యార్థులు ఆటల్లో శిక్షణకు దూరం అవుతున్నారు. దీంతో ఈ సంవత్సరం పూర్తిగా క్రీడా షెడ్యూల్ దెబ్బ తింటుంది. విద్యార్థులు పోటీల్లో పాల్గొనలేరు.

### విద్యార్థులు ఎస్‌జీఎఫ్ క్రీడలకు దూరం...

**● డి ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ పెటా జిల్లా అధ్యక్షుడు**



విద్యలో భాగమైన క్రీడలను విద్యార్థులకు దూరం చేయడం శోచనీయం. చివరి మూడు పీరియడ్స్‌లో విద్యార్థులకు 3 ఆర్స్‌లో శిక్షణ ఇవ్వడంతో వారు పాఠశాల స్థాయిలో క్రీడా శిక్షణకు దూరం అవుతున్నారు. దీంతో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఎస్‌జీఫ్ క్రీడలకు దూరం అయ్యేట్లు ఉన్నారు. ఫలితంగా జాతీయస్థాయిలో రాష్ట్ర జట్ల ప్రతిభ తగ్గుతుంది. ప్రభుత్వం ఆలోచించి సమయంలో మార్పు చేయాలి.







ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతు వులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగు లను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.

# ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

## రక్షించుకుందాం !

WORLD elephant DAY August 12th

- ✤ అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- ✤ గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- ✤ అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ✤ ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



## ఎన్నెన్నో ఏనుగులు

### ఆసియా ఏనుగులు:

- ✦ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- ✦ **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- ✦ **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- ✦ **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

### ఆఫ్రికా ఏనుగులు :

- ✦ ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ✦ ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

## టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

## నవ్వుల్ నవ్వుల్


**తండ్రి :** ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
**గౌరి :** ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
**తండ్రి :** !!!!!!!!!!!!

**సుత్తివేలు :** అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
**మిస్టర్ మేధావి :** మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
**సుత్తివేలు :** !!!!!!!!!!!!!!

### రంగులు వేద్దాం



### చుక్కలు కలపండి



## సూక్తి


మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

## చెప్పగలరా?


పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

## ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



### దారి కనుక్కోండి



### పదాలు గుర్తించండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| R | B | Z | B | V | S | W | W | H | K | F | C | T | Q | C |
| R | S | G | U | O | C | A | W | F | M | O | E | S | F | L |
| Y | H | M | T | N | K | T | V | X | R | O | B | I | N | K |
| W | O | Y | T | O | Q | G | R | E | E | N | Y | Q | W | Z |
| O | W | Z | E | C | T | T | O | X | T | L | A | Z | P | A |
| T | E | Y | R | L | I | K | R | O | E | V | H | M | W | Y |
| G | R | Z | F | E | P | D | J | Z | A | T | V | O | Y | K |
| A | S | D | L | A | Q | A | Y | S | P | P | B | A | G | T |
| R | I | M | Y | N | G | N | W | E | Y | N | L | J | V | B |
| D | K | W | K | I | S | D | T | S | I | Q | Y | D | L | L |
| E | P | A | Z | N | M | E | M | A | Y | F | A | I | W | O |
| N | G | N | V | G | V | L | R | S | B | I | E | S | H | S |
| U | L | I | O | Y | K | I | K | J | B | I | Y | T | Y | S |
| Z | Y | N | R | F | L | O | W | E | R | S | C | K | E | O |
| Y | Q | K | P | I | C | N | I | C | W | O | B | N | U | M |

## జంతర్‌మంతర్

1. కచిలు ▸ ..................
2. రుపుమ ▸ ..................
3. పిపులు ▸ ..................

## జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ..................
2. RHUS ▸ ..................
3. SLEA ▸ ..................

## జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

# HIT.. SUPERHIT.. నేడే చూడండి




## శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్మోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FORUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

# విజయవంతమైన 4వ వారం




# సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

## 11.15,2.15,6.15,9.15

**Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System**

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45

PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25

PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15

PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35

PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20

BIG Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30

BIG Cinemas బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM

Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,8.00

Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM

TIVOLI టివోలి ఎ/సి - 11.00,4.50,7.50

Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40

MIRAJ మీరాజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10

ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40

ఐసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15

INOX జివికె - బంజారాహిల్స్ 2.00,7.30

INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00

ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25

ASIAN రాధికా ఎ/సి - కాప్రా 1.45,7.40

ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00

MULTIPLEX బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45

Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30

ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30

GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30

ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

**విశ్వనాథ్** - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

**మెగా** - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

**శ్రీలక్ష్మి** - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

**జ్యోతి** - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

**శ్రీసాయిరాం** - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

**సుష్మ** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

**నర్తకి** మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

SVC దేవి 70 ఎ/సి - జనగాం

SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

### వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

### ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

### కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళి డీలక్స్ - జమ్మికుంట

### నిజామాబాద్

విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

### మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

### నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ

శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

### ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

### మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

### రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

# న్యాయం కోసం పోరాటం..

**● కరీంనగర్ జైల్లో చనిపోయిన రిమాండ్ ఖైదీ వెంకటేశ్ భార్య పోరుబాట**

**ఎల్లారెడ్డిపేట** : పోలీసుల చర్యలను నిరసిస్తూ మరో కుటుంబం రోడ్డు మీదకు వచ్చి న్యాయం కోసం పోరాటానికి సిద్ధపడింది. భర్తను కోల్పోయిన ఓ అభాగ్యురాలు పిల్లలు, అత్తమామలతో కలిసి దీక్షకు శ్రీకారం చుట్టింది. దొంగతనం కేసులో ఎల్లారెడ్డిపేట పోలీసులు జూన్ 13న కడమంచి వెంకటేష్ జైలుకు పంపారు. కరీంనగర్ జైల్లో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందగా పోలీసు దెబ్బలతోనే మృతిచెందాడనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే వేములవాడ పట్టణం సాయినగర్‌కు చెందిన వెంకటేష్ కుటుంబ సభ్యులు ఎమ్మార్పీఎస్ సహకారంతో శుక్రవారం ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ సమీపంలో టెంట్ వేసి నిరవదిక దీక్షకు దిగారు. ఈ సంఘటనకు బాధ్యుడైనా ఎస్సై శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ రీలే నిరహార దీక్ష చేపట్టారు. మృతుని తల్లిదండ్రులు లచ్చవ్వ, నర్సింహులు, భార్య రేణుక, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీరాం రాజక్క, సాగర్, లక్ష్మణ్, ప్రభాకర్, థామస్, ఓదేమ్మ, కొమురమ్మ పాల్గొన్నారు.

**నాకు ఏ సంబంధం లేదు... - ఎస్ఐ శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట**

చట్టం ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ చేశాం. కరీంనగర్ జైల్లో 23 రోజులు ఉన్నాడు. ఆ తరువాత జ్వరం రావడంతో ఆసుపత్రికి తరలించారు. ఇందులో నాకు ఎలాంటి సంబంధం లేదు.. దొంగతనం కేసులో రిమాండ్ చేశాం.

**పోలీసోల్లు పది రోజులు నా పెనిమిటికి నరకం చూపించిండ్రు...**
**- రేణుక, వెంకటేశ్ భార్య**

ఊరూరా మంచాలు అమ్ముకొని బతుకుతం.. చెయ్యని నేరానికి నాభర్తను ఎల్లారెడ్డిపేట పోలీసోల్లు పట్టుకుని దొంగకేసులు పెట్టారు. పది రోజులు పోలీసోల్లు ఠేషన్‌ల వేసి రోకలిబండలు ఎక్కించి నేరాన్ని ఒప్పుకొమ్మని కొట్టారట. ఠాణాకు పోగానే నా పెనిమిటి చెప్పులను చూసి మా ఆయన ఎక్కడున్నాడు అని అడిగితే పోలీసోల్లు ఈడలేడుపో అని ఈసడించుకున్నారు. చూపించండి సారూ అని కాల్మొక్కినా కనికరించలేదు. బూటుకాళ్లతో తన్ని నన్ను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి చేతిలోని కట్టెతో గెదుముతూ గేటు బయటకు నూకేశిర్రు. జూలై 13వ తారీఖునాడు పోతే జైలుకు పో అని పోమన్నారు. కరీంనగర్ జైలుకు వెళ్లి ములాఖత్ పెట్టా. మా ఆయన నన్ను చూసి ఏడ్చిండు పోలీసోల్లు కొట్టిన సంగతంతా నాకు చెప్పిండు. మళ్లీ కొద్దిరోజులైనంక ఆసుపత్రిలో ఉన్నాడంటే వెళ్లిన. ఆయనకు బేడీలు పెట్టే ఉంచారు. మలద్వారం నుండి రక్తం కారుతుందంటూ ఏడ్చినాడు. పోలీసోల్ల దెబ్బలకే ఇట్టయినది అన్నడు. నాకిద్దరు పిల్లలు నా పెనిమిటి సంపాదిస్తేనే పూటగడిచేది. న్యాయం జరిగేంత వరకు ఊరుకోను.



వెంకటేశ్ భార్య రేణుక


# 1976 మే 25 ఏ వారం అవుతుంది?

## మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

| | | |
|---|---|---|
| 8 | 5 | 961 |
| 7 | 8 | 522 |
| 9 | 3 | ? |

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి




ఎ) 65 బి) 92 సి) 48 డి) 64



Panditi Meenakshi Pavan
Senior Faculty

**Competitive Exams Special**

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

**26 - 30**

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

**31 - 35**

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

**37 - 38**

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) డి | 7) ఎ | 13) ఎ | 19) సి | 26) ఎ | 33) బి |
| 2) ఎ | 8) సి | 14) బి | 20) ఎ | 27) బి | 34) సి |
| 3) సి | 9) బి | 15) ఎ | 21) బి | 28) డి | 35) ఎ |
| 4) ఎ | 10) ఎ | 16) సి | 22) ఎ | 29) సి | 36) బి |
| 5) బి | 11) సి | 17) బి | 23) సి | 30) ఎ | 37) బి |
| 6) సి | 12) బి | 18) డి | 24) ఎ | 31) బి | 38) ఎ |
| | | | 25) డి | 32) సి | |

ఉద్యోగాలు

## టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
**డిసిసిబి బ్యాంకులు:** హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
**వయసు:** 55 ఏళ్లు మించరాదు
**అర్హత:** పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్‌ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
**దరఖాస్తు ఫీజు:** రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
**దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 7
**చిరునామా:** Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
**వెబ్‌సైట్:** www.tscab.org

స్కాలర్‌షిప్

## టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పిరీయెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
**రిజిస్ట్రేషన్ లింక్:** http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
**వెబ్‌సైట్:** www.time4education.com

# మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

## మానవ శరీరం


1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

## పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టెటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....................
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రధనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) సి | 9) బి | 17) ఎ | 27) ఎ | 37) సి | 47) డి |
| 2) బి | 10) సి | 18) ఎ | 28) ఎ | 38) ఎ | 48) సి |
| 3) ఎ | 11) సి | 19) సి | 29) బి | 39) బి | 49) ఎ |
| 4) డి | 12) ఎ | 20) బి | 30) ఎ | 40) సి | 50)డి |
| 5) బి | 13) సి | 21) ఎ | 31) ఎ | 41) బి | 51) సి |
| 6) ఎ | 14) బి | 22) ఎ | 32) సి | 42) సి | 52) సి |
| 7) డి | 15) డి | 23) ఎ | 33) డి | 43) బి | 53) సి |
| 8) సి | 16) డి | 24) సి | 34) బి | 44) సి | 54) బి |
| | | 25) ఎ | 35) సి | 45) ఎ | 55) బి |
| | | 26) సి | 36) డి | 46) బి | |

## JOBS ఉద్యోగాలు

### పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 18
**విభాగాలవారీ ఖాళీలు:** అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 12
**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 21
**వెబ్‌సైట్:** www.pjtsau.ac.in

### ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 21 (మహిళలకు 3, పురుషులకు 18)
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 22
**వెబ్‌సైట్:** www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in


### విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
**మొత్తం ఖాళీలు:** 158
**విభాగాలవారీ ఖాళీలు:** ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
**ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
**అర్హత:** 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
**వయసు:** ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
**స్టయిపెండ్:** నెలకు రూ.3542
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
**వేదిక:** Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
**వెబ్‌సైట్:**
http://www.vssc.gov.in/VSSC V4/images/

### కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**గ్రాడ్యుయేట్ అప్రెంటిస్** **ఖాళీలు:** 72
**విభాగాలవారీ ఖాళీలు:** ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
**అర్హత:** సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
**ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
**స్టయిపెండ్:** నెలకు రూ.8,000
**టెక్నీషియన్ అప్రెంటిస్** **ఖాళీలు:** 100
**విభాగాలవారీ ఖాళీలు:** ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
**అర్హత:** సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
**ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
**స్టయిపెండ్:** నెలకు రూ.7,000
**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**వెబ్‌సైట్:** www.cochinshipyard.com/ career/ Notification

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
పెద్దపల్లి
శనివారం 12 - 8 -2017

గ్రంథాలయాలు

# విజ్ఞాన భాండాగారాలు

- నేడు జాతీయ గ్రంథాలయ దినోత్సవం
- జిల్లాలో 13 గ్రంథాలయాలు

**పెద్దపల్లి కల్చరల్:** పుస్తకాలు జీవిత పయనానికి ఒక దిక్సూచి. పుస్తకాలు నిలయంగా ఉండే గ్రంథాలయాల పాత్ర సమాజంలో అధికప్రాధాన్యతను సంతరించుకుంది. గణిత ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ ఆగస్టు 12, 1892లో జన్మించారు. ఆయన జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయ దినోత్సవాన్ని జరుపుకుంటాము. ఆయన 1927లో మద్రాస్ యూనివర్సిటీలో లైబ్రేరియన్‌గా చేరాడు. తొలి రోజుల్లో బోర్‌గా ఉండే ఉద్యోగమని విరమించుకున్నా యూనివర్సిటీ వారు అందులో కొనసాగమని కోరడంతో గ్రంథాలయ వ్యవస్థకు సంబంధించిన ప్రపంచవ్యాప్త ధోరణులను పరిశీలించి విశేషానుభవం గడించారు. గ్రంథాలయ క్యాటలాగ్‌ను తయారు చేయడానికి ఒక కొత్త కోడ్‌ను 1933లో రూపొందించాడు. కోలన్ క్లాసిఫికేషన్ అని పిలిచే ఈ వర్గీకరణ సూత్రాన్ని దేశంలోని చాలా గ్రంథాలయాలు అనుసరిస్తున్నాయి.



దినపత్రికలు అమర్చిన ర్యాక్

**● తగ్గి పోతున్న పాఠకులు**

2012లో నేషనల్ బుక్ ట్రస్ట్ జరిపిన ఒక దేశవ్యాప్త సర్వే ప్రకారం యువతలో మూడోంతుల మంది పాఠ్యాంశాలు తప్ప మరో పుస్తకం చదవడం లేదు. 13-35 ఏళ్ల మధ్యనున్న మొత్తం 33.27 కోట్ల మంది యువతీ, యువకులు లైబ్రైరీపై నిరాస్తకతగా కనిపిస్తున్నారు. సోషల్ మీడియాతో కాలాన్ని కర్పూరంలా తగలేస్తున్నారు.

**● ఆన్‌లైన్ లైబ్రరీలు**

ఇంటర్నెట్ సౌకర్యం విస్తరించగా వేలాది పుస్తకాలు ఇప్పుడు వెబ్‌సైట్‌లలో లభ్యమవుతున్నాయి. ఎన్నో అమూల్యమైన పుస్తకాలు ఉచితంగా చదువుకునే అవకాశం లభిస్తుంది. చదువుకోవాలన్న ఆసక్తి, దానికి తగిన ఓపిక ఉంటే అన్ని మన కంప్యూటర్ తెరమీదనే ఉంటాయి.

**● జిల్లా ప్రధాన గ్రంథాలయం దుస్థితి**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన గ్రంథాలయం రెండేళ్లుగా ఇన్‌చార్జి లైబ్రేరియన్‌తోటే అరకొర వసతుల మధ్య కొనసాగుతోంది. చాలా కాలంగా దా నికి పక్కాభవనం లేకపోవడంతో 20 వేల పైచిలుకు ఉన్న పుస్తకాలు శిథిలమవుతున్నాయి. కొంత కాలంగా నగర పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న భవనంలోకి మార్చినప్పటికీ దానిలోని ఒక గదిని మెప్మా వాళ్లకు కేటాయించారు. సమయపాలన లేక పాఠకులు కూడా తగ్గిపోతున్నారు. గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆంధ్రజ్యోతి లైబ్రేరీని సందర్శించగా గదులు మూసివేసి ఉన్నాయి. ఈ విషయమై ఇన్‌చార్జి లైబ్రేరియన్ శ్రీలతను వివరణ కోరగా శుక్రవారం లైబ్రరీకి సెలవని సమాధానం. శనివారం రవీంద్రభారతిలో జరిగే గ్రంథాలయ దినోత్స ప్రోగ్రాంకు వెళ్తున్నట్లు చెప్పారు. కాగా లైబ్రైరీగోడపై మాత్రం ప్రతి సోమవారం బంద్‌అనే స్టిక్కర్ కనిపించడం విశేషం.



**గ్రంథాలయాలను తీర్చిదిద్దుతాం**

**- గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్**



జిల్లాలోని గ్రంథాలయాలను విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం. జిల్లాలో 13 గ్రంథాలయాలు ఉన్నాయి. వీటిని మరింత విస్తృత పరుస్తాం. అందరికి అందుబాటులో అన్ని పుస్తకాలు ఉండే విధంగా ఏర్పాటు చేయడమే కాకుండా డి జిటల్ గ్రంథాలయాలుగా మార్చుతాం. కేసీఆర్ ఒక సంకల్పం మేరకు పుస్తక అభిమానులతో గ్రంథాలయాలు కిటకిటలాడే విధంగా తీర్చిదిద్దుతాం.

# ఎన్‌టీపీసీలో ఘనంగా తీజ్



తీజ్ క్వీన్ పోటీల్లో గెలుపొందిన మహిళలు

**జ్యోతినగర్:** ఎన్‌టీపీసీ మహిళా సమితి, లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి హరియాలి తీజ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్‌షిప్ మహిళలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సోలో డ్యాన్స్, క్వీన్ ఆఫ్ టౌన్‌షిప్ పోటీలు నిర్వహించారు. తీజ్ క్వీన్ పోటీలో రెంజని షెనాయ్‌కు ప్రథమ, దీప్తిప్రకాష్ ద్వితీయ, లక్ష్మి శ్రావణ్‌కుమార్ తృతీయ స్థానం సాధించారు. దీప్తి మహిళ సమితి అధ్యక్షురాలు గీతప్రసాద్ విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆకట్టుకున్న

# కృష్ణాష్టమి వేడుకలు

- పలు పాఠశాలల్లో ముందస్తు సంబరాలు



గోపిక వేషధారణలో చిన్నారి

**కోల్‌సిటీటౌన్:** కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోదావరిఖని సప్తగిరి కాలనీలోని అక్షర విద్యాలయం హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు, విద్యార్థులు శ్రీకృష్ణుని, గోపిక వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు కోట కుమార్, సృజనకుమార్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

**జూలపల్లిలో...**

**జూలపల్లి:** మండల కేంద్రంలోని నలంద ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలు ధరించి ఉట్టికొట్టే వేడుకల్లో పాల్గొన్నారు. ఉట్టికొట్టేందుకు విద్యార్థులు పోటీ పడ్డారు. కరస్పాండెంట్ పర్శరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సుద్దాలలో...**

**సుల్తానాబాద్:** మండలంలోని సుద్దాల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని చిన్నపిల్లలు కృష్ణుని, గోపికల వేషధారణలు వేశారు. హెచ్ఎం పుల్లూరి జగదీశ్వర్‌రావు, శ్రీలతలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులచే ఉట్టికొట్టే వేడుకలు జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంఈఓ రామగిరి నర్సింగం మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రపంచ మానవాళికి మన దేశం అందించిన గొప్ప గ్రంథం భగవద్గీత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జూలపల్లిలో ఉట్టికొడుతున్న విద్యార్థి

# యువత సామాజిక స్పృహ కలిగిఉండాలి

- నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవం

**పెద్దపల్లి కల్చరల్:** యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలి. మద్యపానం, మాదక ద్రవ్యాలు వంటి దురలవాట్లకు బానిస కాకుండా చైతన్యం కలిగి ఉండాలి. వ్యక్తిగతంగాను, సామాజికంగాను, జాతిపరంగాను ఎదగాలి. యువజనులు ఆవిష్కర్తలు, సృష్టికర్తలు, సమసమాజ నిర్మాతలు. వినూత్న ఆలోచనలతో దేశాన్ని ముందుకు నడిపించగల సామర్థ్యం వారి సొంతమని ఐక్యరాజ్యసమితి ఒక నివేదికలో ప్రకటించింది. ప్రపంచ జనాభాలో అత్యధిక యువశక్తి మన దేశంలో ఉంది. సామాజిక, ఆర్థిక, రాజకీయ భాగస్వామ్యంలో యువత పాత్ర చాలా తక్కువగా ఉన్న దేశాల్లో కూడా భారత్ ముందుంది.

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 12న నిర్వహిస్తాం. 1999లో ఐక్యరాజ్యసమితి తీర్మానం 54/120 అనుసరణ ద్వారా రూపొందించారు. ఐక్యరాజ్యసమితి యువతకు అవగాహన కలిగించేందుకు అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ప్రకటించింది. మొదటి అంతర్జాతీయ యువజన దినోత్సవం ఆగస్టు 12, 2000లో జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా యువత సమస్యలను పరిష్కరించేందుకు ఇది ఒక అవకాశం.

**● సామాజిక కార్యక్రమాల్లో యువత**

సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనే యువత శాతం పెరిగింది. యువత సంఘటితమై సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందిస్తోంది. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు పోగేసి ఆదుకునేందుకు శ్రీకారం చుట్టారు. ఐక్యరాజ్యసమతి లెక్కల ప్రకారం దేశాలవారిగా యువ జనాభా నవంబర్ 2014 ప్రకారం భారత్ 35.6 కోట్లు, చైనా 26.9 కోట్లు, ఇండోనేషియా 6.7 కోట్లు, అమెరికా 6.5 కోట్లు, పాకిస్థాన్ 5.9 కోట్లు, నైజీరియా 5.7 కోట్లుగా ఉంది. యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం మంచి పరిమాణం. యువత రాజకీయ, ఆర్థిక విధానాల్లో సైతం భాగస్వామ్యం వహించాలి. సామాజిక స్పృహతో ముందుకు నడవాలి. అన్యాయాన్ని ప్రతిఘటించే శక్తులవ్వాలి.

**● స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పలు సామాజిక కార్యక్రమాల్లో యువత ముందుంటుంది. మనస్సు స్వచ్ఛంద సేవా సంస్థ, భూంనగర్ యువత, ఛత్రపతి యువసేన, యువ వాకర్స్ అసోసియేషన్, ఉదయమిత్ర తదితర స్వచ్ఛంద సంస్థల పేర్లతో యువత పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో, మెడికల్ క్యాంపులు, చలివేంద్రాల నిర్వహణ, మానసిక వికలాంగులకు సహకరించడంలోను, వైద్యసేవలకు ఖర్చులు అందించడంలోను మేము సైతం అంటూ ఆయా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.